17
నేటి దినపత్రిక
# సూర్య
ంతపురం | శ్రీ సత్యసాయి
మంగళవారం | 05 మార్చి 2024 | పేజీలు 10

- సీమలో ఇరిగేషన్ను పూర్తిగా నిర్లక్ష్యం చేసిన వైఎస్సార్ సీపీ ప్రభుత్వం
- సీమలో నీటి కష్టాలకు ఈ ప్రభుత్వమే బాధ్యత వహించాలి
- ప్రజల ఇళ్లలో సంపద సృష్టి నా లక్ష్యం... తన ఇంట్లో సంపద సృష్టి జగన్ ఆశయం
- వివేకా హత్యపై నేను చర్చకు సిద్ధం...జగన్ సిద్ధమా?

రాయలసీమలో సిద్ధం సభ పెట్టిన జగన్ ఇరిగేషన్ సీమలోని ఇరిగేషన్ ప్రాజెక్టుల గురించి ఎందుకు నోరెత్తలేదని, సీమ రాతను మార్చేది నీళ్లు, పెట్టుబడులు, విద్య, ఉద్యోగాలే అని భావించి తాను పని చేశానని, స్కాం పైనే స్కాంకు పక్కా ఉదాహరణ లేపాక్షి నాలెడ్జ్ హబ్, రూ.10వేల కోట్ల విలువ చేసే భూముల్ని రూ.500 వందల కోట్లకే దోచేసేందుకు ప్రయత్నించాడని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ఆరోపించారు.

పెనుకొండ, మేజర్ న్యూస్

## సీమకు నీటి అన్యాయంపై
# నోరెత్తలేదు జగన్



టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు

04

## కళాశాలలో ఉపాధ్యాయుల
# కీచకపర్వం..

03



- మంచి గుర్తింపునకు "మంగళం"
- నగ్న వీడియోలు బయట పెడతానని లోబర్చుకునే యత్నం...
- ఇన్‌స్టాగ్రామ్‌తో ఎరా
- తీగలాగితే కదిలిన డొంక

పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్:

తల్లిదండ్రి తర్వాత అంతటి గౌరవం గురువుకే ఉంటుంది అలాంటి గురువు అనేపదానికి మచ్చ తెచ్చాడు ఓ ప్రబుద్ధుడు... కాదు ప్రబుద్ధులు...విద్యాబుద్ధులు నేర్పి ఉన్నత స్థితికి బాటలు వేయాల్సిన అధ్యాపకుడు విద్యార్థినులపై లైంగిక వేధింపులకు పాల్పడుతున్నాడు. ఈ విషయం తెలిసి మరికొందరు అధ్యాపకులు ప్రిన్సిపల్ కూడా అతనిని ప్రోత్సహించారు. పుట్టపర్తి మండలంలో ఒకప్పుడు అనాధ పిల్లలకు ఆశ్రయమిచ్చి విద్యాబుద్ధులు నేర్పించిన ఆ కళాశాల నేడు కీచకోపాధ్యాయులకు కేంద్రంగా మారిపోయింది.

## 100 శాతం ఓటింగ్ నమోదు కావాలి

- ఓటింగ్ శాతం పెంచేందుకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి
- ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ ఖచ్చితంగా ఓటును ఉపయోగించుకోవాలి
- జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి



08

## జగనన్న పాలవెల్లువకు
# ప్రైవేట్ పోటు..!



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న పాలవెల్లువకు ప్రైవేటు డెయిరీల ఏజెంట్లు పోటు పొడుస్తున్నారు. జగనన్న పాలవెల్లువ డెయిరీ ఏర్పాటు చేసేందుకు అధికారులు తలమునకలవుతుంటే, ప్రైవేటు డెయిరీల ఏజెంట్లు పెత్తనం ఎక్కువైంది.

బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ :

పాడి రైతులను జగనన్న పాలవెల్లువకు మళ్లించేందుకు అధికారులు నానా తంటాలు పడుతూ కనీసం ఒక రైతు ఒక లీటర్ పాలు పోయండి, పాల ధరలో తేడా ఉంది. ప్రభుత్వం కల్పిస్తున్న మెరుగైన ధరను సద్వినియోగం చేసుకోవాలని అధికారులు పాడి రైతులను బతిమిలాడుతున్నట్లు ఉంది. అయితే కొందరు ప్రైవేట్ పాల డెయిరీ ఏజెంట్లు కొందరు పాడి రైతులను ప్రభుత్వ డెయిరీకి తీసుకెళ్లే మీ పాలు మాకు వద్దు, ఇక్కడికే అన్ని తీసుకురా జగనన్న పాలడెయిరీకి మాత్రం తీసుకుపోవద్దంటూ అంటూ బెదిరింపులకు దిగుతున్నట్లు సమాచారం. ఈ సమాచారాన్ని ప్రభుత్వ అధికారుల దృష్టికి పాడి రైతులు కొందరు తీసుకెళ్లారు. దీ నిపై కొందరు అధికారులు జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లిన చర్యలు లేకపోవడం, ఆ ప్రైవేట్‌డెయిరీ లను సీజ్ చేయలేకపోవడం అధికా రులకు చేతకాని పనిలా తయారయింది. ఏది ఏమైనా పాడి రైతు కోసం ప్రభుత్వం దృఢ సంకల్పంతో ప్రవేశపెట్టిన జగనన్న పాలు వెలువకు ప్రైవేట్ డెయిరీల ఏజెంట్లు గండి కొడుతుంటే జిల్లా ఉన్నతాధికారులు ఏం చేస్తున్నారంటూ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మండలంలోని ఒక గ్రామానికి సంబంధించి కొత్తగా ఏర్పాటు చేసిన జగనన్న

మిగతా 03 ▸▸

# అర్జీలను వేగంగా పరిశీలించాలి

## జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్

అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్:

అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం నిర్వహించిన జగనన్నకు చెబుదాం, స్పందన గ్రీవెన్స్ కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్ అర్జీలను స్వీకరించారు. ప్రజల నుంచి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో నగర పాలక సంస్థ కమిషనర్ మేఘస్వరూప్, జిల్లా



పరిషత్ సీఈవో వైఖోమ్ నిదియా దేవి, డిఆర్ఓ జి.రామకృష్ణారెడ్డి, డిప్యూటీ కలెక్టర్ ఆనంద్, ఆర్డీఓ జి.వెంకటేష్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి 327 అర్జీలను జాయింట్ కలెక్టర్ స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా

మిగతా 02 ▸▸

## | జిల్లా నుంచి ఎన్నికల కమిషన్‌కు |
# పోలింగ్ స్టేషన్ల హేతుబద్ధీకరణ ప్రతిపాదనలు

- 23 సహాయక పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు
- 4 స్థానాల మార్పు 85 నామకరణం మార్పు ఏర్పాటుకు ప్రతిపాదనలు
- పోలింగ్ స్టేషన్ల స్థానాల మార్పు, నామకరణం మార్పు, సహాయక పోలింగ్ కేంద్రాలు ఏర్పాటుకు సంబంధించి ఓటర్లకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలి

జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :



జిల్లా నుంచి పోలింగ్ స్టేషన్ల హేతుబద్ధీకరణ ప్రతిపాదనలను ఎన్నికల కమీషన్ కు ఈనెల 5వ తేదీ నాటికి పంపించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి పేర్కొన్నారు. సోమవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో

మిగతా 03 ▸▸

## మెరుగైన వైద్యం కోసం 10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసిన ముంటిమడుగు కేశవరెడ్డి



**గార్లదిన్నె మేజర్ న్యూస్** : మండలం సిరివరం గ్రామంలో నివాసముంటున్న సుబ్బమ్మ కూతురికి లక్ష్మికి మెరుగైన వైద్యం కోసం ?10000 ఆర్థిక సహాయం చేసిన ముంటిమాడుగు కేశవరెడ్డి. ఈ సందర్భంగా ముంటిమాడుగు కేశవరెడ్డి మాట్లాడుతూ... నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించడం ఎంతో సంతోషకరంగా ఉందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ సిరివరం గ్రామం ఎంపీటీసీ సురేందర్. సీనియర్ నాయకులు గుడ్డలపల్లి ఓబుల్ రెడ్డి, మాజీ మండల కన్వీనర్ జయరాముడు మాజీ మండల కన్వీనర్ గోరకటి వెంకటేష్, గార్లదిన్నె గ్రామ కమిటీ అధ్యక్షుడు రామాంజనేయులు, ప్రధాన కార్యదర్శి గుర్రం శీన. మండల బీసీ సెల్ గిరమ్మ గారి సోమశేఖర్ ,నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వేగంగా అర్జీలను పరిశీలించాలి

మొదటి పేజీ తరువాయి

జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం, స్పందన గ్రీవెన్స్ అర్జీలను వేగంగా పరిష్కరించాలని ఆయా శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. ప్రత్యేక దృష్టి సారించి ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా అర్జీల పరిష్కారం చేయాలని, నాణ్యతగా అర్జీలకు పరిష్కారం చూపించడం కీలకమన్నారు. అర్జీల పరిష్కారంలో నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడంతో అర్జీలు మళ్ళీ రీఓపెన్ అవుతున్నాయని, ప్రతి అర్జీని నిశితంగా పరిశీలించి అర్జీదారునికి మేలు జరిగేలా పరిష్కారం చూపించాలన్నారు. గడువులోపు ఎలాంటి పెండింగ్ ఉంచకుండా అర్జీలను పరిష్కరించాలన్నారు. ప్రతినిత్యం మానిటర్ చేస్తూ అర్జీలకు పరిష్కారం చూపించడంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఓ అశోక్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ నాగరాజారావు, డ్వామా పిడి వేణుగోపాల్ రెడ్డి, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ సురేంద్ర, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, డిసిహెచ్ఎస్ పాల్ రవికుమార్, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వరరావు, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ ఇహషాన్ బాషా, హార్టికల్చర్ డిడి రఘునాథ రెడ్డి, సోషల్ వెల్ఫేర్ జెడి మధుసూదన్ రావు, బీసీ వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, వికలాంగుల సంక్షేమ శాఖ ఏడి రసూల్, డివిఈఓ వెంకటరమణ నాయక్, డిఎల్డిఓ ఓబులమ్మ, కలెక్టరేట్ ఏఓ అంజన్ బాబు, కలెక్టరేట్ సూపరింటెండెంట్ నాగభూషణం, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సుమోటోగా కేసు నమోదు

**- శింగనమల మండలం పెద్దజలాలపురంలో చినీచెట్ల నరికివేత ఘటనపై సుమోటో కేసు నమోదు - దర్యాప్తు చేపట్టిన శింగనమల పోలీసులు**

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్** : శింగనమల మండలం పెద్దజలాలపురం గ్రామానికి చెందిన జోగి గంగరాజుకు సర్వేనంబర్ 307-4 లో 2.74 ఎకరాల పొలం ఉంది. ఇందులో 480 చినీ చెట్లు సాగు చేశాడు. వీటికి నాలుగేళ్ల వయస్సు ఉంటుంది. ఈ 480 చినీ చెట్లలో 121 చెట్లను గుర్తు తెలియని దుండగులు నరికేశారు. దీనిపై శింగనమల పోలీసులు స్పందించి సుమోటో గా కేసు క్రైం నంబర్ 28/2024 నమోదు చేశారు. ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టామని శింగనమల ఎస్సై చంద్రశేఖర్ తెలిపారు.

## పరీక్షల విధుల నుండి మినహాయింపు ఇవ్వాలి - యూటిఎఫ్



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్** : దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న ఉపాధ్యాయులను, ప్రత్యేక అవసరాలు కలిగిన ఉపాధ్యాయులు, చంటి బిడ్డ తల్లులు, గర్భవతులై మహిళా ఉపాధ్యాయులను పరీక్షల విధుల నుండి మినహాయించాలని యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గోవిందరాజులు, లింగమయ్య లు సోమవారం డీఈఓను కలసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తీవ్రమైన అనారోగ్య సమస్యలు ఉన్న వారిని వైద్యుల సూచన మేరకు మినహాయింపు ఇవ్వాలని, 60 సంవత్సరములు దాటిన ఉపాధ్యాయులకు పరీక్షల విధుల నుంచి మినహాయింపు నివ్వాలని కోరారు. డిపార్ట్మెంటల్ ఆఫీసర్లుగా, అడిషనల్ డిపార్ట్మెంటల్ ఆఫీసర్లుగా సీనియర్ పాఠశాల సహాయకులను నియమించాలని, విద్యార్థుల సంఖ్య 300 పైగా ఉన్న పరీక్షా కేంద్రాలకు అడిషనల్ డిపార్ట్మెంటల్ ఆఫీసర్స్ ని నిర్మించాలన్నారు. రాష్ట్ర కార్యదర్శి కోటేశ్వరప్ప మాట్లాడుతూ చీఫ్ సూపరింటెండెంట్ లుగా గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులను నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా సహాధ్యక్షురాలు సరళ కార్యదర్శి ,ప్రమీల, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు దేవేంద్రమ్మ ,వివిధ మండలాల నాయకులు శ్రీనివాసులు, నాగేంద్ర ,ఆదిశేషు ,పవన్ ,చంద్రశేఖర్ రాజేంద్ర ,దస్తగిరి, గంగాధర్ ,పవన్ కుమార్ ,శేషప్ప, మహమ్మద్ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కల తీర్చడమే ప్రభుత్వ లక్ష్యం

**- ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబ శివారెడ్డి**



**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్** : ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కల తీర్చడమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి లక్ష్యమని ఆలూరు సాంబ శివారెడ్డి, శింగనమల వైఎస్సార్సీపీ నియోజకవర్గ సమన్వయకర్త ఎం. వీరాంజనేయులు అన్నారు. బుక్కరాయసముద్రం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్ పత్రాల పంపిణీ కార్యక్రమాన్ని వారు నిర్వహించారు. జగనన్న రిజిస్ట్రేషన్ చేయించిన ఇంటి స్థలం హక్కు పత్రాలను స్థానిక ప్రజా ప్రతినిధులతో కలసి వారు లబ్ధిదారులకు అందజేశారు. సాంబ శివారెడ్డి మాట్లాడుతూ.. జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల్లో భాగంగా జగనన్న కాలనీలు ఏర్పాటు చేశారన్నారు. ఆ పథకం ద్వారా పేదలకు సొంతిళ్లు ఉండాలనే అభిలాషతో ప్రతి పేద కుటుంబానికి ఒకటిన్నర సెంటు భూమిని ఉచితంగా ఇచ్చి ఇల్లు నిర్మించుకునేందుకు ప్రభుత్వం ఆర్థికసాయం అందించిందన్నారు. మండల వ్యాప్తంగా సుమారు 1,855 మందికి స్థలాలు ఇవ్వగా, వాటిలో ప్రస్తుతం1,159 మందికి ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్ హక్కు పత్రాలను అందిస్తున్నామన్నారు. ఈ పత్రాలు శాశ్వత భూహక్కు పత్రాలుగా చెలామణి అవుతాయన్నారు. ఈ హక్కు పత్రాలపై బ్యాంకు రుణాలు పొందవచ్చునని లేదా విక్రయించుకోవచ్చన్నారు. దీనిపై లబ్ధిదారునికి పూర్తి హక్కును కల్పించిన ఘనత ముఖ్యమంత్రి జగనన్నకే దక్కుతుందన్నారు. పేదలకు పక్కా గృహాలు నిర్మించి ఇస్తామని చెప్పిన చంద్రబాబు తన ప్రభుత్వంలో ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ మళ్లీ మోసం చేసేందుకు జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్‌తో కలిసి చంద్రబాబు వస్తున్నాడని ప్రజలు నమ్మవద్దని కోరారు. రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి జరగాలంటే రాబోయే ఎన్నికలలో మరోసారి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డిని గెలిపించుకుందామన్నారు. సమన్వయకర్త ఎం. వీరాంజనేయులును మీరందరూ ఆశీర్వదించి మరోసారి మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, మండల అధికారులు, వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## వచ్చే ఎన్నికల్లో వైసిపిని గెలిపించండి



**యాడికి, మేజర్ న్యూస్** : వచ్చే ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలంటూ సోమవారం తాడిపత్రి పెద్దారెడ్డి తనయుడు హర్షవర్ధన్ రెడ్డి గ్రామంలో పర్యటించి ఇంటింటికి తిరుగుతూ జగన్ ప్రభుత్వాన్ని గెలిపించాలని, మరిన్ని పథకాలు లబ్ధి చేకూరుతాయని మహిళలను ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బాలా రమేష్ బాబు, బ్రహ్మానందరెడ్డి, వెంకట్రాంరెడ్డి, భాస్కర్ రెడ్డి, డిప్పుల శంకర్‌తో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధికి బాట వేస్తున్న : మాజీ సర్పంచ్ విష్ణు మోహన్ రెడ్డి



**తాడిపత్రి మేజర్ న్యూస్** : తాడిపత్రి మండల పరిధిలోని చుక్కలూ రు గ్రామం నందు ఎస్సీ కాలనీలో వైఎస్ఆర్సిపి నాయకులు మాజీ సర్పంచ్ కంచం విష్ణు మోహన్ రెడ్డి సోమవారం పర్యటించారు. కాలనీ నందు మురుగునీటి కాలువలు చెత్తాచెదారంతో పేరుకుపోయి మురుగు నీరు ప్రవాహం ఆగిపోయి దుర్వాసనతో ఎదుర్కొంటున్న సమస్యను ప్రజలు ఆయన దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే ఆయన స్పందించి దగ్గర ఉండి మురుగునీరు కాలువలను శుభ్రం చేయించారు. సమస్య పరిష్కారం కావడంతో కాలనీ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ప్రజలు వ్యాధుల బారిన పడకుం డా ఇంటి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు సూచించారు. సమస్యలు ఏవైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు.

## కృష్ణాపురం 19వ వార్డులో పర్యటించిన - కొత్తపల్లి మల్లికార్జున

**తాడిపత్రి మేజర్ న్యూస్**: తాడిపత్రి పట్టణంలోని కృష్ణాపురం 19వ వార్డు నందు తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్లు సోమవారం



పర్యటించారు. కౌన్సిలర్లు 19వ వార్డు3,4,5,6 రోడ్లు నందు పర్యటిస్తూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీలో భాగంగా తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన ప్రతి రైతుకు ఏడాదికి 20వేల రూపాయలు సహాయం, మహాశక్తి పథకం క్రింద ప్రతి ఒక్క మహిళకు 18 నుండి 59 సంవత్సరాల వరకు సంవత్సరానికి 15వేలు రూపాయలు , యువతకు నిరుద్యోగ భృతి క్రింద ప్రతి నెల 3వేలు రూపాయలు, అందిస్తామని అలాగే 20 లక్షల ఉద్యోగాలు యువతకు, తల్లికి వందనం ద్వారా చదువుకునే ప్రతి బిడ్డకు సంవత్సరానికి 15వేలు,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ,ప్రతి ఇంటికి సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం అంటూ పథకాలను వివరిస్తూ పర్యటించారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి తెలుగుదేశం పార్టీని అధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్లు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## వైయస్సార్ సిపి ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట : వైసిపి నాయకులు



**యాడికి, మేజర్ న్యూస్** : వైఎస్ఆర్సిపి ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట వేశారని మండల వైసీపీ నాయకులు అన్నారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయం వద్ద నిరుపేదలకు ఇళ్ల పట్టాలను రిజిస్టర్ చేయించి పేదలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి బొంబాయి రమేష్ నాయుడు, బాల రమేష్ బాబు, మాజీ జడ్పిటిసి వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వాన్ని గెలిపిస్తే మరిన్ని కొత్త పథకాలను ప్రవేశపెడతారని, అవి మహిళలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని వారన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో 90 శాతం పేదలకు ఇళ్ల పట్టాలు మండల నాయకుల చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మానంద రెడ్డి, ఉప సర్పంచ్ కాసా చంద్రమోహన్, ఎమ్మార్వో మోహన్, వల్లి మోహన్ వల్లి ఎంపీడీవో సావిత్రి, వెంకటేశ్వర్లు, సర్పంచ్ అనురాధ, మేకల రామచంద్ర, కోట చౌదరి, రాజు, పందు శ్రీరాములు, పేరం పరమేశ్వర్ రెడ్డి, ఓగేటి శ్రీరంగాతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఆర్పీలు, వాలంటీర్లపై చర్యలు తీసుకోవాలి



**రాయదుర్గం, మేజర్ న్యూస్** : రాయదుర్గం పట్టణంలో వాలంటీర్స్ మరియు మెప్మా విభాగానికి సంబంధించిన ఆర్పీలు స్టోర్ డీలర్స్ లను వైసీపీ అభ్యర్థి మెట్టు గోవింద్ రెడ్డి వెంట ప్రచారం నిర్వహించడంపై పట్టణ అధ్యక్షుడు పసుపులేటి నాగరాజు తీవ్రంగా మండిపడ్డారు. సోమవారం ఉదయం ఆయన పట్టణ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఆర్పీలు, వాలంటీర్స్ పై చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్, తహశీల్దార్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఇదివరకే చాలాసార్లు ఎన్నికల కమిషన్ వాలంటీర్స్ ఎన్నికల ప్రచారంలో పాల్గొనకూడదని అనేకసార్లు మొట్టికాయలు వేసిందన్నారు. అయినా వైసీపీ నాయకులు వెంటబెట్టుకొని ప్రచారం చేయడాన్ని టిడిపి నాయకులు తీవ్రంగా ఖండించారు. ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ప్రశాంతి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్లు కడ్డీపూడి మహబూబ్ బాషా, గాజుల వెంకటేశులు, మాజీ కౌన్సిలర్లు బండి భారతి, పొరాల పురుషోత్తం బెదురు తిప్పే స్వామి, భలే శంకర్ ప్రధాన కార్యదర్శి ఇనాయత్, కావాలి రవి, రవి కొండాపురం శ్రీనివాసులు, పై తోట అంజి, దాసరి సత్తి, ప్రహ్లాద తమన్న, ఎస్సీ సెల్ మల్లి, ఆటో వెంకటేష్, వై వెంకటేశ్వర్లు, కడిమి తిప్పేస్వామి, ఎల్లప్ప, పై తోటి రామంజి తదితరులు పాల్గొన్నారు.

## బిటెక్ నాల్గవ సంవత్సర ఫలితాలు విడుదల



అనంతపురము బ్యూరో మేజర్ న్యూస్ : అనంతపురము జెఎన్‌టీయూ విశ్వవిద్యాల యం పరిధిలో డిసెంబర్, జనవరి నెలలలో నిర్వహించిన బీ.టెక్ నాలుగవ సంవత్సరం ఒకటవ సెమిస్టర్ (ఆర్20) రెగ్యులర్ ఫలితాలు, బీ.టెక్ నాలుగవ సంవత్సరం ఒకటవ సెమిస్టర్ (ఆర్15), (ఆర్19) సప్లిమెంటరీ ఫలితాలు, బీ.టెక్ నాలుగవ సంవత్సరం రెండవ సెమిస్టర్ (ఆర్15) సప్లిమెంటరీ ఫలితాలు, బీ.టెక్ నాలుగవ సంవత్సరం ఒకటవ సెమిస్టర్ (ఆర్15) (చివరి అవకాశం) సప్లిమెంటరీ ఫలితాలు,బీ.టెక్ నాలుగవ సంవత్సరం రెండవ సెమిస్టర్ (ఆర్15) (చివరి అవకాశం) సప్లిమెంటరీ ఫలితాలు,ఎమ్మెస్సీ నాలుగవ సెమిస్టర్ (ఆర్21) సప్లిమెంటరీ పరీక్షా ఫలితాలను విడుదల చేసినట్లు డైరెక్టర్ అఫ్ ఎవాల్యుయేషన్ ఆచార్య ఇ. కేశవరెడ్డి, కంట్రోలర్ అఫ్ ఎక్సామినేషన్ ఆచార్య బి. చంద్ర మోహన్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షా పలితాల కోసం జెఎన్‌టీయూఏ వెబ్ సైట్ డబ్ల్యూ.డబ్ల్యూ.డబ్ల్యూ.జెఎన్‌టీయుఏ.ఏసి.ఇన్‌ను సంప్రధించాలని తెలిపారు.

## జగనన్న పాలవెల్లువకు ప్రైవేట్ పోటు..!

మొదటి పేజీ తరువాయి

పాలవెల్లువ డెయిరీకి తననే ఏజెంట్‌గా నియమించాలంటూ అధికా రులపై చిందులు తొక్కాడు. కానీ అతను చేసేది పాల వ్యాపారం నీలాంటి వాడికి డెయిరీ ఇస్తే మేము పాలు పోసే ప్రసక్తి లేదంటూ అధిక సంఖ్యలో పాడి రైతులు తిరగబడ్డారు. పరిస్థితి చక్కబడకపోవడంతో అక్కడి నుండి అధికారులు వినతిరిగి వెళ్లారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రభుత్వ డెయిరీలపై పెత్తనం చేస్తూ, పాడి రైతులకు తప్పుడు మాటలతో తప్పు దోవలో పట్టిస్తున్న ప్రైవేటు డెయిరీ ఏజెంట్ల పై చర్యలు తీసుకోకపోతే, ప్రభుత్వ డైరీల కొనసాగింపు ప్రశ్నార్థకమే అవుతుంది.

### సిండికేట్ దందాతోనే నిర్లక్ష్యం

పాడి రైతులపై పెత్తనం ప్రదర్శించేందుకు ప్రైవేటు డెయిరీలా ఏజెంట్లు, పాల వ్యాపారస్తులు సిండికేట్లుగా మారి దందా కొనసాగిస్తున్నారని, ప్రస్తుతం నడిపిస్తున్న ప్రభుత్వ డెయిరీ లేకుండా పోయినట్లయితే మనం చేసే దందాకు అడ్డు అదుపు లేకుండా విచ్చలవిడిగా చేసుకోవచ్చు అనేది వీరి నమ్మకం.

### రాజకీయ జోక్యం ఉందా?

ఇందులో ఎలాంటి రాజకీయ జోక్యం లేదు. రైతులకు అందుబాటులో ఉన్న తోటి రైతులకే జగనన్న పాలవెల్లువ డెయిరీని మంజూరు చేసే విధంగా చూడాల్సిన బాధ్యత అధికారులదే , ఇందులో ఎలాంటి రాజకీయ జోక్యం లేదని, ఏ పార్టీ అన్నది కాదు ముఖ్యం పాడి రైతుకు సమృద్ధిగా అందుబాటులో ఉండి ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చే విధంగా ఉన్నవాడినే కొనసాగించాలని వైసీపీ నేతలు కొందరు చర్చించుకుంటున్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ

### ఎమ్మెల్సీ వై శివరామిరెడ్డి చేతుల మీదుగా చెక్కుల అందజేత



**ఉరవకొండ, మేజర్ న్యూస్** : ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ప్రభుత్వం మంజూరు చేసిన ఆర్థిక సాయాన్ని బాధితులు సద్వినియోగం చేసుకోవాలని శాసన మండల సభ్యులు వై శివరామిరెడ్డి తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని వజ్రకరూరు మండలం తన స్వగృహంలో ఎమ్మెల్సీ వై. శివరామిరెడ్డి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను సోమవారం పంపిణీ చేశారు. విడపనకల్ మండలం కడదరబెంచి గ్రామానికి చెందిన కెరీ కేరి కొండారెడ్డి కి రూ.65,000 వేల విలువైన చెక్కులను ఎమ్మెల్సీ అందజేశారు. ఉరవకొండ మండలం పట్టణ కేంద్రానికి చెందిన మన్నెల రామాంజనేయులకు రూ.1,80,000 లక్షల విలువైన చెక్కును వై శివరామిరెడ్డి పంపిణీ చేశారు. అనారోగ్యానికి గురైన బాధితులు వేరు వేరు ఆసుపత్రులలో చికిత్స తీసుకున్నారు. చికిత్స నిమిత్తం ఖర్చుపెట్టిన మొత్తం మంజూరు చేయాలని కోరుతూ బాధితులు ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నారు. శాసనమండలి సభ్యులు వై శివరామిరెడ్డి వినతి మేరకు స్పందించిన ముఖ్యమంత్రి వైయస్ జగన్ సహాయ నిధి నుంచి రూ.2,45,000ల నగదు సాయం మంజూరుకు ఆదేశాలు జారీ చేశారు. ఆర్థిక చేయూత అందజేసిన ముఖ్యమంత్రి వైయస్ జగన్ కు, నగదు మంజూరుకు కృషిచేసిన ఎమ్మెల్సీ వై. శివరామిరెడ్డి కి బాధితులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా సీనియర్ నాయకులు నెరమెట్ల తిప్పారెడ్డి, కాకర్ల నాగేశ్వరరావు, మాజీ ఎంపీపీ రమణ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రమణ యాదవ్, మాజీ ఎంపీటీసీ విజయ్ కుమార్, మాలాపురం కేశన్న, గురు, కొనకొండ్ల గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.

### జిల్లా నుంచి ఎన్నికల కమిషన్ కు

## పోలింగ్ స్టేషన్ల హేతుబద్ధీకరణ ప్రతిపాదనలు

మొదటి పేజీ తరువాయి

పోలింగ్ స్టేషన్ల హేతుబద్ధీకరణ ప్రతిపాదనలపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో 2,213 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరగగా, కొత్తగా 23 సహాయక పోలింగ్ కేంద్రాలు ఏర్పాటుకు ప్రతిపాదనల ఎన్నికల కమీషన్ కు పంపిస్తున్నామన్నామన్నారు. అలాగే 4 స్థానాల మార్పు , 85 నామకరణం మార్పునకు ప్రతిపాదనలు పంపించడం జరుగుతుందన్నారు. ఇందులో సహాయక పోలింగ్ కేంద్రాలు ఏర్పాటుకు సంబంధించి ఉరవకొండ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి 4 సహాయక పోలింగ్ కేంద్రాలు, తాడిపత్రి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి 2, అనంతపురం అర్బన్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి 15 సహాయక పోలింగ్ కేంద్రాలు, రాప్తాడు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి 2 సహాయక పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని సంబంధిత ఈఆర్వోల నుంచి ప్రతిపాదనలు రావడం జరిగిందన్నారు. పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణకు సంబంధించి ప్రతిపాదనలను ఎన్నికల కమీషన్ కు పంపిస్తామన్నారు. 1,450 నుంచి 1,500 మధ్య ఓటర్లు ఉంటే సహాయక పోలింగ్ కేంద్రాలు ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపించడం జరుగుతోందన్నారు.అనంతపురం అర్బన్ లోనే 4 స్థానాల మార్పునకు ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు. నామకరణం మార్పునకు సంబంధించి రాప్తాడు నియోజకవర్గం నుంచి 1, ఉరవకొండ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి 17, గుంతకల్లు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి 21, తాడిపత్రి నుంచి 8, సింగనమల నుంచి 3, అనంతపురం అర్బన్ నుంచి 7, కళ్యాణదుర్గం నుంచి 3, రాప్తాడు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి 25 నామకరణం మార్పునకు సంబంధించి ప్రతిపాదనలు రావడం జరిగిందని, వాటిని ఎన్నికల కమీషన్ కు పంపిస్తామన్నారు. పోలింగ్ స్టేషన్ల స్థానాల మార్పు, నామకరణం మార్పు, సహాయక పోలింగ్ కేంద్రాలు ఏర్పాటుకు సంబంధించి ఓటర్లకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు కూడా వారి పార్టీల అభ్యర్థులకు పోలింగ్ స్టేషన్ల స్థానాల మార్పు, నామకరణం మార్పు, సహాయక పోలింగ్ కేంద్రాలు ఏర్పాటుకు సంబంధించి పూర్తిగా తెలియజేయాలన్నారు. అలాగే ఎన్నికల కమీషన్ నిబంధనల ప్రకారం సార్వత్రిక ఎన్నికల కోసం అనంతపురం నగరంలోని జేఎన్టీయూలో కౌంటింగ్ కేంద్రాలు %డ% (స్ట్రాంగ్ రూమ్స్) ఏర్పాటు చేయడం జరిగిందని, రెండు రోజుల్లోపు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు జేఎన్టీయూని సందర్శించి కౌంటింగ్ కేంద్రాలు %డ% స్ట్రాంగ్ రూమ్స్ పరిశీలించాలని, ఏవైనా సూచనలు అవసరమైతే తెలపాలన్నారు. ఈ సందర్భంగా ఆయా అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ఎక్కడెక్కడ పోలింగ్ స్టేషన్ల స్థానాల మార్పు, నామకరణం మార్పు, సహాయక పోలింగ్ కేంద్రాలు ఏర్పాటుకు సంబంధించి పూర్తి వివరాలను గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించారు.ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్, డిఆర్ఓ జి.రామకృష్ణారెడ్డి, ఈఆర్ఓలు జి.వెంకటేష్, రాణి సుస్మిత, వి.శ్రీనివాసులు రెడ్డి, కరుణకుమారి, రాంభూపాల్ రెడ్డి, వి.శ్రీను, వసంత బాబు, వైఎస్సార్సీపి ప్రతినిధి సోమశేఖర్ రెడ్డి, టిడిపి ప్రతినిధి చెరకుతోట పవన్ కుమార్, బిజెపి ప్రతినిధి ఈశ్వర్ ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి ఎంఎండి.ఇమామ్, ఆమ్ ఆద్మీ పార్టీ మసూద్ వలి, బీఎస్పీ అంజయ్య, సిపిఎం బాలరంగయ్య, ఎన్నికల సెల్ సూపరింటెండెంట్ రవికుమార్, అనంతపురం, తాడిపత్రి తహసీల్దార్ లు శివరామిరెడ్డి, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చిక్కనేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు



**కనేకల్లు, మేజర్ న్యూస్** : కనేకల్ మండల కేంద్రం ఆర్టీసీ బస్టాండ్ పక్కన వెలిసిన శ్రీ చిక్కనేశ్వర స్వామి దేవాలయం నందు స్వామి వారికి మాఘమాసం సోమవారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆలయ అర్చకుడు వీరేశ్ స్వామి తెలిపారు. ఈ సందర్భంగా స్వామివారికి ఉదయాన్నే గంగా పూజ, బస్మాభిషేకం, ఆకు పూజ, రుద్రాభిషేకం, నవగ్రహ పూజ పూజలు నిర్వహించి మహా మంగళ హారతి ప్రసాదం వినియోగించారు. కలియుగ ప్రత్యక్ష దైవం కొంగు పట్టి కోరిన వారికి కొంగు బంగారం విరిగిల్లుతున్న శ్రీ చిక్కనేశ్వర స్వామి వారు ఉదయం ఐదు గంటల నుండి ఆరు గంటల లోపు సూత్ర దర్శనం ఉంటుందని, తదనంతరం వివిధ అభిషేకాలు చేసి భక్తులకు శ్రీ చిక్కనేశ్వరస్వామి వారు దర్శనమిస్తాడన్నారు.

### శిర్పీ గ్రామంలో 'బాబు షూరిటీ భవిష్యత్ గ్యారంటీ' కార్యక్రమం పాల్గొన్న జనసేన పార్టీ నాయకులు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్** : బెలుగుప్ప మండల పరిధిలోని శీర్పి గ్రామంలో సోమవారం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన బాబు షూరిటీ భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమంలో గ్రామంలోని ఇంటి ఇంటికీ పయ్యావుల కేశవ్ తనయుడు పయ్యావుల విక్రమసింహా ప్రచారం నిర్వహించారు. తెలుగుదేశం, జనసేన పార్టీలు కలిసి అధికారంలోకి రావడానికి ప్రజల ఆశీర్వాదం కావాలని, తెలుగుదేశం, జనసేన అధికారంలోకి వస్తే అభివృధి కార్యక్రమాల గురించి, సూపర్ సిక్స్ గురించి ప్రజలకు తెలియజేశారు. ఈ రాక్షస పాలన అంతమొందించి ప్రజల పాలనను తీసుకురావడమే తెలుగుదేశం, జనసేన పార్టీల లక్ష్యం అని విక్రమసింహ ప్రజలకు తెలియజేశారు. భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమానికి జనసేన పార్టీ నాయకులు సంఘీభావం తెలిపారు. జనసేన పార్టీ బెలుగుప్ప మండల అధ్యక్షుడు సుధీర్, జనసేన నాయకులు శేఖర్, రుద్రస్వామి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన

### మాజీ ఎంపీపీ ఆలేరి రాజగోపాల్ రెడ్డి



**కనేకల్లు, మేజర్ న్యూస్** : కనేకల్ మండల కేంద్రానికి చెందిన శ్రీ అయ్యప్ప స్వామి అన్నదాన సమితి ప్రెసిడెంట్ కర్ణాటకము సుబ్రహ్మణ్యం తల్లి మరణిం చడంతో విషయం తెలుసుకున్న మాజీ ఎంపీపీ ఆలేరి రాజగోపాల్ రెడ్డి సోమవారం సుబ్రహ్మణ్యం స్వగృహానికి వచ్చి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ రూరల్ బ్యాంక్ అధ్యక్షులు మారేన్న, టౌన్ కన్వీనర్ కేశవరెడ్డి, మాల్యం ప్రెసిడెంట్ బ్రహ్మానం దరెడ్డి, మృతురాలి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు.

## కళాశాలలో ఉపాధ్యాయుల కీచక పర్వం

మొదటి పేజీ తరువాయి

జిల్లాలోని అనాధలను అక్కున చేర్చుకుని విద్యాబుద్ధులు నేర్పించి ఎంతోమంది ఉన్నత స్థాయికి ఎదిగేందుకు కృషిచేసిన ఆ కళాశాల ఇప్పుడు కీచక ఉపాధ్యాయులకు నిలయంగా మారింది. పుట్టపర్తి మండలం జగరాజు పల్లి వద్ద ఉన్న ఓ కళాశాల గతంలో ట్రస్ట్ పేరుతో నిర్వహించేవారు. విదేశాల నుంచి వచ్చే ఫండ్ ఆధారంగా నిరుపేద అనాధ పిల్లలకు అక్కడ ఆశ్రయం కల్పించి విద్యాబుద్ధులు చెప్పేవారు. అదంతా గతం. కళాశాల ఫౌండర్ మృతి చెందడంతో ప్రైవేటు వ్యక్తులు చేతుల్లోకి ఆ కళాశాల వెళ్లిపోయింది. అప్పటినుంచి కళాశాలలో కొందరు అధ్యాపకులు విద్యార్థినులను టార్గెట్ గా చేసుకొని తమ కామవాంఛ తీర్చాలని నిత్యం వేధింపులకు గురి చేస్తున్నారు. విద్యాబుద్ధులు చెప్పి వారి ఉన్నతికి కృషి చేయాల్సిన అధ్యాపకులు తమ వక్రబుద్ధిని చూపించారు. ఆ కళాశాలలో తెలుగు ఉపాధ్యాయునిగా పని చేసే ఓ అధ్యాపకుడు చదువులో వెనుకబడ్డ, పేదింటి అమ్మాయిలను లక్ష్యంగా చేసుకున్నాడు. మీ చదువుల బాధ్యత నాదే భవిష్యత్తులోనూ ఆర్థికంగా సహకారం అందిస్తా నా మాట వినండి అంటూ ముగ్గురమ్మాయిలకు వేరువేరుగా సెల్ ఫోన్‌లో చాటింగ్ ప్రారంభించాడు. ఇది నిజమేనని నమ్మిన అమ్మాయిలు గురువు కదా అని చాటింగ్ చేశారు. తర్వాత నగ్న వీడియోలు పంపించాలని కోరితే ఓ అమ్మాయి పంపించేసింది. ఇక అప్పటి నుంచి ఆ విద్యార్థినికి కామ వాంఛ తీర్చాలని బెదిరింపులు అధికమయ్యాయి. ముగ్గురు గ్రామీణ అమ్మాయిలు ఆ ప్రబుద్ధుని వలలో చిక్కుకున్నారు. బాధిత విద్యార్థినులు కళాశాల యాజమా న్యానికి ఫిర్యాదు చేయలేక.. ఇంట్లో చెప్పుకోలేక కుమిలిపోతున్నారు. విషయం బయటకు చెబితే వీడియోలు, ఫొటోలు బయట పెడతానంటూ బెదిరిస్తుండటంతో బాధితులు మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. ఆ కీచక ఉపాధ్యాయునికి ఇతర అధ్యాపకులు ప్రిన్సిపల్ సహకారం కూడా ఉన్నట్లు తెలుస్తోంది.

# జిల్లా అభివృద్ధికి అన్ని రాజకీయ పార్టీలు మ్యానిఫెస్టో ప్రకటించాలి

**- సిపిఎం జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్**



**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్:** రానున్న ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు జిల్లా అభివృద్ధి ప్రణాళికలు ప్రకటించాలని సిపిఎం కోరింది. జిల్లాలో వైసిపి తెలుగుదేశం పార్టీల తరపున పోటీ చేస్తున్న అభ్యర్థులను రేపటినుండి ఈనెల 8వ తేదీ లోపు కలిసి జిల్లా అభివృద్ధికి సిపిఎం సూచిస్తున్న ప్రత్యామ్నాయ విధానాలను వివరిస్తామని అ పార్టీ జిల్లా కార్యదర్శి వి. రాంభూపాల్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు తెలిపారు.రాష్ట్రంలో అన్ని రంగాల్లో జిల్లా అభివృద్ధి వెనుకబడిందని ప్రభుత్వ నివేదికలు తెలుపుతున్నాయని, ముఖ్యంగా వ్యవసాయం నీటిపారుదలలో అత్యంత వెనుకబడి జిల్లా వ్యవసాయం రైతాంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నా రు. ఈ సంవత్సరం భూగర్భ జలాలు అడుగంటి తోటలు ఎండిపోతున్నాయని తెలిపారు. గత సంవత్సరం ప్రకటించిన పంట నష్ట పరిహారం ఇప్పటివరకు రైతు ఖాతాలకు జమ చేయలేదని దీనివల్ల ప్రభుత్వాల పట్ల రైతులకు విశ్వాసం సన్నగిల్లుతుందని విమర్శించారు. ఆత్మహత్యలు వలసలు నేటికీ కొనసాగుతున్నా యని వివరించారు హెచ్.ఎల్.సి ఆధునీకరణ పనులు అందరిని సాగునీటి కాలువల నిర్మాణం పూర్తిగా నిలిచిపోయిందని ప్రకటించిన సాగునీటి ప్రాజెక్టులు ఏవి అమలుకు నోచుకోలేదని అన్నారు. చదువుకున్న యువతకు ఉపాధి కల్పించే పరిశ్రమలు లేకపోవడంతో నిరుద్యోగ యువత తీవ్ర అసంతృప్తిలో ఉన్నారని తెలిపారు. విద్య వైద్యం పూర్తిగా ప్రైవేటీకరించబడి మధ్యతరగతి దిగువ మధ్యతరగతి పేద ప్రజలపై అధిక ఆర్థిక భారం పడుతుందని దీనివల్ల అప్పులు విపరీతంగా పెరిగిపోతున్నాయని వివరించారు. ప్రభుత్వ రంగంలో విద్యా వైద్య వ్యవస్థలను అభివృద్ధి చేయడానికి ఆయా పార్టీలు స్పష్టమైన వైఖరిని ప్రకటించాలని డిమాండ్ చేశారు. జిల్లా అభివృద్ధికి నిర్దిష్ట ప్రతిపాదనలు లేకుండా ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా జిల్లాకు జరిగే ఉపయోగం లేదని అందుకే జిల్లా అభివృద్ధి మేనిఫెస్టోను అన్ని పార్టీలు ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు.

## ఎన్జీవో భవన నిర్మాణానికి విరాళం అందజేత

**ఇచ్చిన మాట ప్రకారం ఎన్జీవో భవన నిర్మాణానికి 4 లక్ష్యాలను అందించిన అమిలినేని యశ్వంత్**



**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** ఇచ్చిన మాట ప్రకారం కళ్యాణదుర్గంలో ఎన్జీవోలకు ఎన్జీవో భవన నిర్మాణానికి నాలుగు లక్షల విరాళాన్ని రెండు రోజుల్లోనే అందించి తన ఔన్నత్యాన్ని చాటుకున్నారు. కళ్యాణదుర్గం టిడిపి అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు ఇటీవల ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల నిరసన కార్యక్రమానికి తన మద్దతు తెలిపి వారికి అండగా నిలిచారు. కళ్యాణదుర్గం పట్టణంలో ఎన్జీవో భవనం నిర్మాణానికి తన వంతు సహకారాన్ని అందిస్తానని రెండు రోజుల క్రితం మాటిచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం ఆయన తనయుడు అమిలినేని యశ్వంత్ సోమవారం ఎన్జీవో నాయకులకు నాలుగు లక్షల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన అందించిన సహకారానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఇచ్చిన మాట ప్రకారం రెండు రోజుల్లోనే నెరవేర్చిన ఇలాంటి నాయకుడు ప్రజా నాయకుడని వారు కొనియాడారు. ఈ సందర్భంగా అమిలినేని యశ్వంత్ ను ఘనంగా సన్మానించారు.

## మాజీ ముఖ్యమంత్రిని కలిసిన జెసి కుటుంబ సభ్యులు





**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** రాష్ట్ర మాజీ ముఖ్యమం త్రి నారా చంద్రబాబు నాయుడు ను తాడపత్రి కి చెందిన జెసి కుటుంబ సభ్యులు సోమవారం సాయంత్రం పెనుగొండలో మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా మాజీ ఎంపీ జేసీ దివాకర్ రెడ్డి, తాడిపత్రి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి అస్మిత్ రెడ్డి మర్యాదపూర్వ కంగా కలిసి ఆయనకు పుష్పగుచ్ఛం అందించి ఘన స్వాగతం పలికారు. వారిని నారా చంద్రబాబు నాయుడు ఆత్మీయంగా పలకరించారు. దీంతో పెద్ద ఎత్తున చర్చ కొనసాగింది.





# సీమకు నీటి అన్యాయంపై ఎందుకు నోరెత్తలేదు జగన్

మొదటి పేజీ తరువాయి

శ్రీసత్యసాయి జిల్లా పెనుగొండ నియోజకవర్గంలో కియా కార్ల పరిశ్రమ సమీపంలో ఏర్పాటు చేసిన రా...కదలిరా సభలో ఆయన ప్రసంగించారు. ఈ సభలో టిడిపి నాయకులు కాలవ శ్రీనివాసులు, బి కే పార్థసారథి, పరిటాల సునీత, పల్లె రఘునాథ్ రెడ్డి, తిప్పే స్వామి, ప్రభాకర్ చౌదరి, ప్రభాకర్ రెడ్డి, సవితమ్మ, డాక్టర్ సునీల్, రవీంద్ర, కందికుంట ప్రసాద్, పరిటాల శ్రీరామ్, బండారు శ్రావణి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబునాయుడు మాట్లాడుతూ ఓ వైపు ముండుటెండ మరోవైపు ఉమ్మడి అనంతపురం జిల్లా వాసుల్లో కసి. రాబోయే ఎన్నికల్లో సైకో రెడ్డితో తాడో పేడో తేల్చుకుందామనే పౌరుషం మీలో కనపడుతోందన్నారు. రాష్ట్రాన్ని కాపాడుకోడానికి ప్రతిఒక్కరూ జెండా పట్టుకోవాలని, స్వార్థం కోసమో అధికారం కోసమో కాదు రాష్ట్రాన్ని కాపాడేందుకు మనం కొదమసింహాల్లా ముందుకు రావాలన్నారు. 40ఏళ్లుగా సభలు, సమావేశాలు ఎన్నో నిర్వహిస్తున్నాను, కానీ మీ ఉత్సాహం చూస్తుంటే నాకు సంతోషంగా ఉందని, రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన సైకోను ఇంటికి పంపే సమయం ఆసన్నమైందన్నారు.

### సీమకు నీళ్లిస్తే సిరులు పండుతాయి

బాదుడు లేని సంక్షేమం, కోతలు లేని సంక్షేమం కోసం, మహిళా రక్షణ కోసం రా కదిలిరా అని పిలుపునిచ్చాను. వచ్చే ఎన్నికల్లో వైసీపీని చిత్తుచిత్తూగా ఓడించిండి. నాకు ఉమ్మడి అనంతపురం అత్యంత ఇష్టమైన జిల్లా. భారతదేశంలోనే తక్కువ వర్షపాతం కురిసే జిల్లా ఇది. 47లక్షల ఎకరాల భూమి ఈ జిల్లాలో ఉన్నా సాగు అయ్యేది అతి తక్కువ. అనంతపురం జిల్లాను సస్యశ్యామలం చేయాలని, సిరులు పండించే జిల్లా చేయాలని కంకణం కట్టుకున్నా. నేను రూ.64 వేల కోట్ల పెట్టుబడులతో ప్రాజెక్టులు పూర్తిచేశాను. నీరు ఇస్తేనే సీమ సిరులు కురుస్తుందని నేను ఎంతో తపించా. జీడిపల్లి, భైరవాని తిప్ప, వెల్లపల్లి, గుంతకల్ బ్రాంచ్ కెనాల్, మడకశిర బ్రాంచ్ కెనాల్ వంటి ప్రాజెక్టులు పూర్తిచేశాను రాయలసీమతో పోటీపడే ప్రాంతం దేశంలోనే ఎక్కడా లేదు. నీళ్లు తెస్తే పెట్టుబడులు వస్తాయి. 18 నెలల్లో గొల్లపల్లి రిజర్వాయర్ పూర్తిచేసి కియా మోటార్స్ తెచ్చిన పార్టీ తెలుగుదేశం. కియా రాకముందు ఈ ప్రాంతంలో ఎకరా రూ.2లక్షలు, ఇప్పుడు రూ.2 కోట్లు. మనం అధికారంలో కొనసాగి ఉంటే రూ.3 కోట్లయ్యేది. కియా తెచ్చి ప్రత్యక్షంగా, పరోక్షంగా 50 వేలమందికి ఉద్యోగాలు ఇచ్చాం. ఇక్కడ తయారు చేసిన 12 లక్షల కార్లు దేశవిదేశాల్లో తిరుగుతున్నాయంటే అదే టీడీపీ మార్క్. టీడీపీ మరో ఐదేళ్లు ఉండుంటే ఈ ప్రాంతమంతా పరిశ్రమలు వచ్చేవి.

### స్కాంపైనే స్కాంకు మంచి ఉదాహరణ లేపాక్షి నాలెడ్జ్ హబ్

జిల్లాలో ఎవరిది అభివృద్ధో ఎవరిది దోపడీనో ప్రజలు ఆలోచన చేయాలి. వైఎస్సార్ సైన్స్ సిటీ, నాలెడ్జ్ హబ్ అని రైతుల భూములు కొట్టేశారు. స్కాముల కోసమే స్కీములు రూపొందించారు. జగన్ రెడ్డి నాలెడ్జ్ హబ్ పేరుతో భారీ భూ దోపిడీ చేశాడు. 4,500 ఎకరాల విలువ రూ.10 వేల కోట్లుంటుంది. దాన్ని రూ.500 కోట్లకు కొట్టేసేందుకు జగన్ రెడ్డి టెండర్ పెట్టాడు. అదిప్రజల సొత్తనుకున్నావా మీ అబ్బ సొత్తనుకున్నావా మనకు ఏం తెలీదని జగన్ రెడ్డి అనుకుంటున్నాడు. నేను పేదల ఇళ్లలో సంపద సృష్టిస్తే జగన్ రెడ్డి పేదలను దోచుకుని వారి పొట్ట కొట్టాడు. టీడీపీ హయాంలో జిల్లాకు ఎన్నో పరిశ్రమలు తెచ్చాం. సెంట్రల్ వర్సిటీ, ఏషియన్ పెయింట్స్ తెచ్చాం. ఇక్కడ అడుగడుగునా విండ్ మిల్ , సోలార్ ఉత్పత్తి ఉంది. ఇక్కడ సోలార్ పండిస్తే దేశానికే కరెంటు ఉత్పత్తి చేసే సత్తా మన అనంతపురానికే దక్కుతుంది. అధికారంలోకి వస్తే ఉచితంగా సోలార్ పంపుసెట్లు. గోదావరి నీళ్లు సీమకు తీసుకొస్తే సీమ రతనాల సీమ అవుతుందా లేదా? మిమ్మల్ని ఇంజనీర్లు, డాక్టర్లుగా తయారుచేస్తే ప్రపంచాన్ని జయించగలరు. అందుకే నేను చదువు, నీటికి ప్రాధాన్యమిచ్చా. భావితరాలు బాగుండాలనే నేను ఆలోచిస్తా. నేను అభివృద్ధి చేసిన హైదరాబాద్ ఎలా ఉందో చూశారుగా. ఐటీతో యువతకు ఉపాధి కల్పించా. అదే మాదిరిగా ఏపీని బాగుచేయాలని తపించా. మనకున్న అన్ని వనరులు వినియోగించుకుని ఏపీని దేశంలోనే నెంబర్ వన్ చేయాలని భావించాను. దేశంలో ఎక్కడాలేని సముద్రతీరం ఉంది. 16 లక్షల పెట్టుబడులు తెచ్చాం. అమరావతి ప్రారంభించాం. కానీ జగన్ రెడ్డి మొత్తం నాశనం చేశాడు.

### సీమ ద్రోహి జగన్ రెడ్డి

ఇటీవల జగన్ రెడ్డి ఇక్కడ సిద్ధం సభ పెట్టాడు. వేలాది ఆర్టీసీ బస్సులు వాడుకున్నాడు. కానీ మనకు మాత్రం ఇవ్వలేదు. సైకో రూల్ మనం పాటించాలా, మన సభలకు ఆర్టీసీ బస్సులు ఇవ్వడంట. వీళ్ల తాత జాగీరా రాష్ట్రం. సైకో అడ్డుకున్నా మా తమ్ముళ్లు ఆగరు. సభకు రావాలంటే మన తమ్ముళ్లకు మోటర్ బైకులు ఉన్నాయి. వేల బైకులు లక్షలజనం ఎవరైనా అడ్డొస్తే తొక్కించుకుంటా రండి నేనున్నా మీకు నేనున్నా అండగా, వస్తారా రాష్ట్రం కోసం సిద్ధం సభలో జగన్ రెడ్డి ఇరిగేషన్ గురించి ఒక్క మాట మాట్లాడలేదు. నువ్వు ఓడిపోవడడానికి సిద్ధం. తెలుగుదేశం-జనసేన గెలవడానికి సిద్ధం. గెలిచేది తెలుగుదేశం జనసేన, ఓడిపోయేది వైసీపీ. వెయ్యి కోట్లు ఖర్చు పెట్టి సిద్ధం పేరుతో ఊరూరా కటౌట్లు పెట్టాడు. రాయలసీమ ద్రోహి జగన్ రెడ్డి. పెన్షన్ ఇస్తున్నానని గొప్పలు చెబుతున్నాడు. అసలు పెన్షన్ ప్రారంభించిందే ఎన్టీఆర్. రూ.200 పింఛను రూ. 2000 చేసింది నేను. నేను మళ్లీ వచ్చుంటే తొలి నెలలోనే రూ.3వేలు చేసే వాన్ని. మేము వచ్చాక ఇంటింటికీ వెళ్లి పింఛను ఇస్తాం. నేను ఐటీ ఉద్యోగాలు ఇస్తే జగన్ రెడ్డి పాలనలో మటన్ కొట్టులో, ఫిష్ మార్కెట్ లో, మద్యం షాపులో ఉద్యోగాలు వచ్చాయి. నిరుద్యోగ భృతి నెలకు రూ.3 వేలు ఇస్తా. ఏడాదికి 4 లక్షల చొప్పున ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు ఇస్తాను. మీ ఇంటి దగ్గరే కూర్చుని వర్క్ చేసుకునేలా వర్క్ స్టేషన్లు ఏర్పాటు చేస్తాను. ఏపీ యువతను ప్రపంచంతో అనుసంధానం చేసి బంగారు భవిష్యత్ మీకిస్తా. మేం అధికారంలోకి వచ్చాక వాలంటీర్ వ్యవస్థ ఉంటుంది. కానీ మీరు వైసీపీకి పనిచేయొద్దు. సైకో పోతే తప్పించి మనకు భవిష్యత్ లేదు. 40 రోజులు సైకిల్ ఎక్కండి. గ్లాసు పట్టుకోండి. ఒక చేత్తో 10 రూపాయిలిచ్చి మరో చేత్తో రూ.100 దోచేసే దొంగ జగన్ రెడ్డి. 25 వేల కిలోమీటర్ల సిమెంట్ రోడ్డు వేసిన పార్టీ తెలుగుదేశం. 12 లక్షల ఇళ్ల నిర్మాణం , చంద్రన్న బీమా, విదేశీ విద్య, తల్లీ బిడ్డా ఎక్స్ ప్రెస్ వంటి ఎన్నో సంక్షేమ పథకాలు తెచ్చింది తెలుగు దేశమే. టీడీపీకి-వైసీపీకి నక్కకూ నాగ లోకానికి ఉన్నంత తేడా ఉంది.

### వివేకా హత్యపై నేను చర్చకు సిద్ధం...జగన్ సిద్ధమా?

బాబాయ్ హత్య, రక్త చరిత్ర జగన్ రెడ్డి మార్కు. సొంత చెల్లి పుట్టుకపై నీచపు ప్రచారం చేయడం నీ మార్కు. అమ్మను గెంటేయడం నీ మార్కు. తల్లికి తిండి పెట్టలేని వాడు పిన్నమ్మకు బంగారు గాజులు కొంటాడా? హు కిల్డ్ బాబాయ్.? వివేకాకు గుండెపోటు అని పనికిమాలిన సాక్షిలో రాశాను. గొడ్డలి ఎవరిచ్చారని నీ చెల్లెలు అడుగుతోంది. సమాధానం చెప్పుడు జగన్ రెడ్డీ? జగనాసుర రక్త చరిత్ర ఎవరిదో తేల్చుకుందాం. నీకు ధైర్యం ఉంటే రా పెనుకొండ...ఎవరు వివేకాను చంపారో చర్చకు రా....హత్యలు చేసే వాళ్లు ముఖ్యమంత్రిగా అర్హులా? మీ ప్రాణానికి రక్షణ ఉందా? ఆడబిడ్డలకు రక్షణ ఉందా? మా కార్యకర్తల జోలికొస్తే ఖబడ్ధార్....దెబ్బకు దెబ్బ తీస్తాం. తమాషా అనుకోవద్దు. నేను అనంతపురం జిల్లాలో నీళ్లు పారిస్తే సైకో రెడ్డి రక్తం పారించాడు. మీ కోసం ఎలాంటి త్యాగాలకైనా నేనూ, పవన్ కల్యాణ్ సిద్ధం. సంపద సృష్టించడం, పేదరిక నిర్మూలన చేసే పార్టీ తెలుగుదేశం. ఎమ్మెల్యేలను ప్రాంతాలు మార్చినంత మాత్రాన ..అక్కడ చెత్త ఇక్కడ వేసినంత మాత్రాన గెలవలేరు.

### వైసీపీ ఎమ్మెల్యేల అవినీతి బాగోతం

పెనుకొండ శంకర్ నారాయణ ఎంత అవినీతిపరుడో మీకు తెలుసుగా? ఆంధ్రజ్యోతి రిపోర్టర్ పై వైసీపీ గూండాలు దాడి చేశారు. అన్నీ లెక్కపెట్టుకున్నా, ప్రతిదీ చెల్లిస్తా. రాప్తాడులో తోపుదుర్తి అరాచకాలు అన్నీ ఇన్నీ కావు. లేఅవుటు వేయాలన్నా కప్పం కట్టాల్సిందే. రైతు భూమి అమ్మలేదని మామిడి చెట్లు నరికించాడు. జాకీ పరిశ్రమను వెళ్లగొట్టి 6 వేల ఉద్యోగాలు రాకుండా చేశారు. ధర్మవరాన్ని పీడిస్తున్న కేటుగాడు కేతిరెడ్డి గుడ్ మార్నింగ్ అంటూ పబ్లిసిటీ చేస్తాడు. కదిరి సిద్దారెడ్డి లక్ష్మీ నరసింహుని కూడా వదల్లేదు. నేను అధికారంలోకి వచ్చాక కియా అనుబంధ సంస్థలు వచ్చేలా ప్రయత్నిస్తా. బెంగుళూరు వరకూ ఇండస్ట్రియల్ కారిడార్ కు కృషి చేస్తా. సత్యసాయి ప్రాజెక్టు ద్వారా నీరు అందిస్తాము. గోరంట్లకు కూడా నీరిచ్చే బాధ్యత తీసుకుంటాం. మడకశిరలో వక్క మార్కెట్ ఏర్పాటు చేస్తాం. అనంతపురం జిల్లాను హార్టికల్చర్ హబ్ గా తయారుచేస్తాం. జిల్లాలో 14కి 14 సీట్లు గెలిపిస్తామని హామీ ఇవ్వండి. రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేస్తాం. పార్టీలో అందరికీ మంచి భవిష్యత్ ఉంటుంది. టీడీపీ, జనసేన పాలు నీళ్లలా కలసిపోవాలి. ఇంటింటికీ వెళ్లి ప్రజల్లో చైతన్యం తేవాలి. రాష్ట్రం కోసం పనిచేయండి. మేము మీకు అండగా ఉంటాము. వచ్చే ఎన్నికల్లో గెలుపు మనదే" అని చంద్రబాబు నాయుడు అన్నారు.

### సైబర్ నేరాలు.. ఆర్థిక అక్షరాసతపై

## ఎస్బిఐ ఆధ్వర్యంలో అవగాహన



**అమడగూరు, మేజర్ న్యూస్ :** ఓబుల దేవర చెరువు స్టేట్ బ్యాంక్( బ్రాంచ్ ) ఆధ్వర్యంలో సోమవారం అమడుగూరు మండల కేంద్రం లోని స్థానిక బస్టాండ్ ప్రాం తంలో సైబర్ నేరాలు,ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సంద ర్భంగా స్టేట్ బ్యాంక్ ఎం.వి రూరల్ ఫోక్ ఆర్ట్ ఆర్గనైజేషన్ కళా జాత బృందం బ్యాంకు పథకాలపై బ్యాంకు కళాజాత బృందం వారు పాటలు రూపంలో వివరించారు. ముఖ్యంగా సామాజిక భద్రత పథకాలు, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన ప్రధానమంత్రి జీవన జ్యోతి,భీమా యోజన, అటల్ పెన్షన్ యో జన,జీరో అకౌంట్, నగతురహిత లావా దేవీలు, సైబర్ మోసా ల పట్ల జాగ్రత్త వహిం చాలని వారు పిలుపు నిచ్చారు. అలాగే ప్రజ లకు అర్థమయ్యే విదం గా పాటలు రూపకంగా మాటల ద్వారా పాట లు ద్వారా మ్యాజిక్ షో ద్వారా తెలియజేశారు ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ రవికాంత్, ఫీల్డ్ ఆఫీసర్ పార్థసారథి బిజి నెస్ సీఎస్పీ పాయింట్ అమడుగూరు కవిత, బ్యాంకు సిబ్బంది కళాజాత బృందం సభ్యులు, చిరంజీవి సింగర్ ,విజయ్ మెజీషియన్, వినోద్ దప్పు ప్లేరు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు జిల్లా అధికారులకు ఆహ్వానం

### లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ కరణం రమానందన్



**లేపాక్షి మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన లేపాక్షి గ్రామంలో వెలసిన ప్రపంచ ప్రసిద్ధిగాంచిన శ్రీ దుర్గా పాపనాశేశ్వర, వీరభద్ర స్వామి వారి ఆలయం లో జరిగే మహాశివరాత్రి బ్రహ్మరథోత్సవాలకు ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ కరణం రామానందన్ సోమవారం నాడు శ్రీ సత్యసాయి జిల్లా ఎస్ పి మాధవ రెడ్డి, పెనుగొండ సబ్ కలెక్టర్ పి.అపూర్వ భరత్, డిఆర్ఓ కొండయ్య లను మర్యాదపూర్వకంగా కలిసి బ్రహ్మోత్సవాలకు వారిని ఆహ్వానించడం జరిగింది.ఈ సందర్భంగా వారు సానుకూలంగా స్పందించడం జరిగింది. అదేవిధంగాఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్తు కల్పించాలని జిల్లా ఎస్పీకి రమానందన్ వినతి పత్రం అందజేశారు.

## నారా చంద్రబాబు నాయుడు ని కలిసిన : జెసి ప్రభాకర్ రెడ్డి



**తాడిపత్రి మేజర్ న్యూస్:** అనంతపురం జిల్లా రాప్తాడు లో సోమవారం జరిగిన రా కదలిరా సభకు వచ్చేసిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ను మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ జేసీ అస్మిత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. తాడపత్రి నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న పలు రాజకీయ అంశాలపై చర్చించినట్లు సమాచారం.

## రా కదలిరా సభకు ఉమ్మడి పార్టీ శ్రేణులతో కూడి తరలిన అభ్యర్థి సునిల్ కుమార్



**మడకశిర మేజర్ న్యూస్ :** జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు హాజరవుతున్న పెనుకొండ సమీపంలో నిర్వహిస్తున్న రా కదలిరా సభకు నియోజక వర్గ ఉమ్మడి పార్టీ అభ్యర్థి సునిల్ కుమార్ సారథ్యంలో సోమవారం పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో తరలి వెళ్ళారు.ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సునీల్ కుమార్,మాజీ ఎమ్మెల్యే ఈరన్న, రాష్ట్ర కుంచిటిగ వక్కలిగ సాధికా రిక కన్వినర్ పాండు రంగప్ప ఆధ్వర్యం లో తెలుగుదేశం, జనసేన పార్టీ కార్యకర్తలు అభిమానులు నాయకులు అదిఖ సంఖ్య వాహనాల్లో సభకు తరలి వెళ్లారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన డీఎస్పీ



**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** త్వరలో జరగనున్న ఎన్నికల నేపథ్యంలో సోమవారం కదిరి డిఎస్పి శ్రీలత మండలంలో పలు పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మారి శెట్టిపల్లి, పెద్దఎల్లం పల్లి, అగ్రహారం, రాత్నాలపల్లి గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను పరిశీలిం చారు. పోలింగ్ సందర్భంగా ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ముంద స్తు చర్యలలో భాగం గా పోలింగ్ కేంద్రాలను పరిశీలించడం జరిగిం దని డిఎస్పి తెలిపారు. డీఎస్పీ వెంట స్థానిక ఎస్సై లింగన్న, సిబ్బంది పాల్గొన్నారు.

## కష్టకాలంలో పార్టీకి అండగా నిలిచి బలోపేతం చేసుకున్నాం

### మా మనోభావాలను గుర్తెరిగి అభ్యర్థిని మార్చండి

#### రా కదలిరా కు డుమ్మా కొట్టి నిరశన చేపట్టిన తమ్ముళ్ళు



**మడకశిర మేజర్ న్యూస్ :** పార్టీ కష్టకాలంలో వుండగా అండగా నిలిచి బలోపేతం చేసుకున్నాం మా మనోబావాలు దెబ్బతీయకుండా ప్రస్తుతం ప్రకటించిన అత్యర్తి సునిల్ కుమార్ ను మార్చాలంటు రా కదలిరా కార్యక్రమానికి డుమ్మా కొట్టి మరి మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పే స్వామి వర్గ పార్టీ అనుబంద సంఘాల సభ్యులు నిరశన కార్యక్రమం చేపట్టారు. సోమవారం బాలాజీ నగర్ లో వుంటున్న పార్టీ కార్యాలయం వద్దకు నియోజక వర్గ వ్యాప్తంగా వుంటున్న మాజీ ఎమ్మెల్సీ అనుయులు పెద్ద ఎత్తున చేరుకొని బాబు అభ్యర్థి ప్రకటన తీరును నిరశిస్తూ నినదించారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ టిడిపి జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ లు పార్టీకి కార్యకర్తలే మూల స్థంబాలని వారి మనోభావాలకు అనుగు ణంగానే అభ్యర్థులను ఎంపిక చేస్తామని పదే పదే చెబుతు వచ్చి తీరా ఆచరణలో మటుకు తద్విరుద్దరంగా నడుచుకు న్నారని ఆరోపించారు. గడిచిన నాలుగున్నర సంవత్సరాలు పార్టీ శ్రేణులు మడకశిర నియోజకవర్గంలో ఒడిదుడుగులు ఎదుర్కోం టు, మరో ప్రక్క వైసిపి పార్టీ దౌర్జన్యాల కు ఎదురోడ్డిన సందర్భంలో పార్టీ కుటుంబ సభ్యులపై అనేక కేసులు పెట్టిన వెరవకుండా అహర్నిశలు పార్టీ అభివృద్ధికి పాటుపడుతు క్షేత్రస్థాయి నుండి పార్టీ అభ్యున్నతికి శ్రమించామని పేర్కొన్నారు. అది కాక నాలుగున్నర సంవత్సరాలు పాటు తాము పడుతు వచ్చిన ఇబ్బందు లను మీరు ప్రకటించిన అభ్యర్థి సునిల్ కుమార్ కాని మాజీ ఎమ్మెల్యే ఈరన్న గాని పట్టించుకున్న పాపాన పోలేదని ఆరోపించారు. పార్టీ శ్రేణులు, పార్టీ కష్టాల కడలిలో వున్నప్పుడు అండగా నిలిచి మనోధైర్యాన్ని ఇచ్చి పార్టీ జవసత్వాలు నింపిక ఏకైక నాయకుడు గుండుమల తిప్పేస్వామిని గద్గ స్వరంతో అన్నారు. అలాంటి నేతను, పార్టీ కుటుంబ సభ్యులతో చర్చలు లేకుండా మనోబావా లను దెబ్బతీసే రీతిలో పార్టీ అధిష్టానం టిడిపి అభ్యర్థి పట్ల ఏకపక్షంగా ఎంపిక చేయడం తమను నిరాశ నిస్పృహలకు, విస్మయానికి గురిచేసిందని బావోద్వేగంతో తెలిపారు. నియోజకవ ర్గంలో అతిష్టానం నిర్దేశించి ఆదేశించిన ప్రతి కార్యక్ర మాన్ని సూపర్ సిక్స్, భవిష్యత్తు గ్యారంటీ ,హౌస్ మ్యాపింగ్ , నిజం గెలవాలి తదితర కార్యక్రమాలు క్షేత్రస్థాయిలో విజయవంతం చేయ డంతో పాటు రాష్టస్థా యిలో రెండవ స్థానం నిలిపినట్లు సాక్షాత్ మీరా కితాబిచ్చి ప్రశంశించారు కదా బాబు . అయితే అభ్యర్థి పేరు ఖరారు విషయంలో మానేత ఆ ద్వర్యంలో మేము సొందించి పెట్టిన విషయా లను పక్కన పెట్టి మీరు ఐవిఆర్ సర్వే చేయించి పార్టీ అభివృద్ధికి ఏ మాత్రం కృషి చేయని ఎమ్మెల్యే అభ్యర్థిగా సునిలోను ఎంపిక చేయడం మమ్ములను వంచనకు గురి చేసి, తీరని అన్యాయం చేసారని మండిపడ్డారు. నియోజకవర్గం లో పార్టీ గెలుపుతో పాటు పార్టీ భవిష్యత్తు బాగా ఉండాలంటే చంద్రబాబు , నారా లోకేష్ లు పునరాలోచించి అభ్యర్థిని మార్చి పార్టీకు కష్టపడిన వారికి ఎవరికైనా సరే ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలని వారు దిమాండ్ చేసారు. లేనిపక్షంలో పార్టీ కుటుంబ సభ్యులు అందరూ మూకు మ్మడిగా పదవులకు రాజీనామా చేసి మా ఓటు మాత్రం పార్టీకే వేసి నివాసాలకే పరిమితం అవ్వడానికి సిద్దమైనట్లు ముక్తకంఠంతో పేర్కొన్నారు.

## పదవ తరగతిలో వందశాతం ఉత్తీర్ణతే లక్ష్యం

- డిసెంబర్ నుంచి విద్యార్థులకు వీక్లీ టెస్టులు, గ్రాండ్ టెస్టులు
- చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి
- డా.బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలల ఉమ్మడి జిల్లా కన్వీనర్ ఏ.మురళీకృష్ణ



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** ఈనెల 18 నుండి ప్రారంభం కానున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అంబేద్కర్ గురుకుల పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులు వందకు వందశాతం ఉత్తీర్ణత ఫలితాలు సాధించడమే లక్ష్యంగా సన్నద్ధం చేస్తున్నామని డా.బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలల ఉమ్మడి జిల్లా కన్వీనర్ ఏ.మురళీకృష్ణ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 16 ఉన్న అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో 2022-24 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులపై పాఠశాలల ప్రారంభం నుంచే ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. జూన్ నుంచి సిలబస్ మొదలుపెట్టి నవంబర్ చివరకు అన్ని సబ్జెక్టులను సిలబస్‌ను పూర్తి చేయించామన్నారు. డిసెంబర్ మొదటి నుంచే పదవ తరగతి విద్యార్థులకు ప్రతి సబ్జెక్టుల్లోనూ రెండు పాఠ్యాంశాలకు ఒక్కొక్కసారి వారాంతపు టెస్టులు నిర్వహించామన్నారు.ఈ టెస్టుల తరువాత గ్రాండ్ టెస్టులు నిర్వహించామన్నారు. ఈ రెండు టెస్టులో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారికి ఉపాధ్యాయుల ద్వారా మళ్లీ పాఠ్యాంశాలను బోధించి పరీక్షల్లో ఉత్తీర్ణతే లక్ష్యంగా విద్యార్థులను సన్నద్ధం చేస్తున్నామని తెలిపారు.రాష్ట్ర గురుకుల కార్యాలయం నుంచి వచ్చిన ప్రత్యేక మెటిరియల్‌ను పదవ తరగతి విద్యార్థులకు పంపిణి చేశామని తెలిపారు. తాను కూడా ప్రతి రోజు పాఠశాలల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులతో పదవ తరగతి విద్యార్థులు ఎలా చదువుతున్నారు.. ఎంత మంది వెనుకబడి ఉన్నారని అనే అంశాలపై ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ సలహాలు, సూచనలు చేస్తున్నానని తెలిపారు. గత విద్యాసంవత్సరం (2022-23)లో ఉమ్మడి జిల్లా అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో పదవ తరగతిలో 84.08శాతం ఉత్తీర్ణత సాధించారని,మొత్తం 1156 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 972 మంది ఉత్తీర్ణులయ్యారని తెలిపారు. ఈ విద్యా సంవత్సరం (2023-24)లో 1214 మంది విద్యార్థులు పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు రాస్తున్నారని, ఈ పరీక్షల్లో విద్యార్థులందరు ఉత్తీర్ణలవుతారని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. గురుకుల పాఠశాలల్లో ఇంటర్మీడియెట్ మొదటి సంవత్సరం 779 మంది, ద్వితీయ సంవత్సరంలో 823 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారని తెలిపారు. ఇంటర్మీడియెట్‌లో గురుకుల్లో మంచి ఫలితాలు వస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. టెన్త్, ఇంటర్మీడియెట్ పబ్లిక్ పరీక్షల కోసం గురుకుల పాఠశాలల నుంచే ఆర్టీసి బస్సుల్లో విద్యార్థులను పరీక్షల కేంద్రాలకు తీసుకెళ్లుతున్నట్లు ఆయన తెలిపారు.

## దళిత మహిళలకు మేలు 'భూకొనుగోలు పథకం'



**రాయదుర్గం, మేజర్ న్యూస్ :** సమాజంలో ఆర్థిక, సామాజిక అంతరాలు తొలగించాలని తెలుగుదేశం పార్టీ ఆది నుంచి బడుగు, బలహీన వర్గాలకు రాజకీయంగా, ఆర్థికంగా పెద్ద పీట వేసిందని రాయదుర్గం టిడిపి ఇంఛార్జి కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. తన 50వారాల సెల్ఫీ ఛాలెంజ్ లో భాగంగా టిడిపి హయాంలో భూమి కొనుగోలు పథకం ద్వారా లబ్దపొందిన దళిత మహిళలతో మురుడి గ్రామంలో సోమవారం ఆయన 47వ సెల్ఫీ వీడియోను విడుదల చేశారు. చంద్రబాబు నాయుడు 2014-19 మధ్య కాలంలో నిరుపేద దళిత వ్యవసాయ కూలీలకు భూములను కేటాయించి ఆదుకున్నారన్నారు. రాయదుర్గం నియోజకవర్గంలో ఎంతో మంది భూమి లేని దళిత కూలీల మహిళలకు వ్యవసాయ భూములను కేటాయించి, వారిని రైతులుగా మార్చిన ఏకైక ప్రభుత్వం తెలుగుదేశమేనన్నారు. దళితుల అభ్యున్నతకి, పాటు పడుతున్న ఇలాంటి సంక్షేమ పథకాలను జగన్మోహన్ రెడ్డి ఎందుకు కొనసాగించడం లేదని కాలవ ప్రశ్నించారు. దళితులకు అడుగడుగునా ద్రోహం చేస్తున్న ఏకైక ప్రభుత్వం వైసీపీనేనని ఆయన విమర్శించారు. దళితుల అభివృద్ధికి వారు సొంతంగా ఉపాధి అవకాశాలు పొందడానికి తెలుగుదేశం పార్టీ నిరంతరం కృషి చేసిందని ఆయన గుర్తు చేశారు. తమ పాలనలో రాయదుర్గం నియోజకవర్గం లో భూమి లేని 85 దళిత కుటుంబాలకు రూ.6.64 కోట్ల ఖర్చుతో 241.50 ఎకరాల భూమిని కేటాయించామని గుర్తు చేశారు. తమకు సొంత భూములు ఉన్నాయని సమాజంలో తలెత్తుకొని తిరిగేలా దళితులను టిడిపి తయారు చేసిందన్నారు. ఐదేళ్లు ఎమ్మెల్యే, ఆరేళ్లు ఎమ్మెల్సీగా ఉన్న మెట్టు గోవింద రెడ్డి రాయదుర్గంలో ఇలాంటి కార్యక్రమం ఒక్కటైనా చేశారా అని నిలదీశారు. మెట్టు లాంటి అసమర్థులకు ఓటు వేస్తే దళితులకు తీరని అన్యాయం జరుగుతుందన్నారు. దళితులకు మేలు జరగాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని రాయదుర్గంలో దళితులు అభివృద్ధి చెందాలంటే తాను 50 వేల మెజారిటీతో గెలవడానికి అందరూ మనస్ఫూర్తిగా ఆశీర్వదించి, సైకిల్ గుర్తుపై ఓటు వేయాలని కాలవ శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు.

# పరిసరాల పరిశుభ్రతతో రోగాలు దూరం

**-ఉరవకొండ డివిజన్ మలేరియా నివారణ అధికారి బత్తుల కోదండరామిరెడ్డి**

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** దోమల నియంత్రణకు పరిసరాల పరిశుభ్రత అలవరుచుకోవడం మనందరి బాధ్యత అని ఉరవకొండ డివిజన్ మలేరియా నియంత్రణ అధికారి భక్తుల కోదండరామిరెడ్డి గ్రామస్తులకు అవగాహన కల్పించారు. నియోజకవర్గ పరిధిలోని వజ్రకరూరు మండలం కొనకొండ్ల గ్రామపంచాయతీ పరిధిలోని పలు కాలనీలను మలేరియా నివారణ అధికారి గ్రామ కార్యదర్శి శ్రీధర్, సర్పంచ్ లాలప్పతో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. అపరిశుభ్రత, మురికి నీటి నిల్వలు ఉన్న ప్రాంతాలను గుర్తించి పంచాయతీ సిబ్బంది చేత పారిశుద్ధ్యం మెరుగుకు చర్యలు చేపట్టారు. మురికి నీటి నిల్వలు దోమల ఉధృతికి ఆవాసాలు అని, పరిసర ప్రాంతాల్లో మురికి నీటి నిల్వలు లేకుండా పంచాయతీ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. కీటక జనిత వ్యాధులపై ప్రజలకు దిశా నిర్దేశం చేశారు. ప్రతి ఒక్కరూ సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కలిగి ఉండాలని, వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఐదేళ్ల



లోపు వయస్సు కలిగిన చిన్నారులకు వారి తల్లిదండ్రులు తప్పకుండా చుక్కల మందు వేయించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్డి సదాశివం, వైద్య ఆరోగ్య సిబ్బంది పద్మావతి, బాబావలి, శిరీష, ఆశా, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వాన్ని గద్దె దింపడమే ఇండియా కూటమి లక్ష్యం



**-సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ**

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** మతోన్మాద, ప్రజా వ్యతిరేక బీజేపీ ప్రభుత్వాన్ని కేంద్రంలో గద్దె దింపడమే లక్ష్యంగా ఇండియా కూటమి పనిచేస్తుందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ పేర్కొన్నారు. సోమవారం స్థానిక హెచ్ఎల్సి కాలనీ వద్ద ఉన్న సిపిఐ పార్టీ కార్యాలయంలో సత్యసాయి, అనంతపూర్ జిల్లా పార్టీ కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోదీ పది సంవత్సరాలుగా ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు ప్రజలకు ఏం చేశాడో చెప్పి ఓట్లు అడగాలన్నారు. 2047 సంవత్సరం వరకు వికాస్ భారత్ పేరుతో అభివృద్ధి చేస్తానంటూ ప్రజలను మభ్యపెడుతున్నారన్నారు. ఈ పది సంవత్సరాలలో పేదవాడికి ఏం చేశాడు, రైతుల సమస్యలు ఏమన్నా పరిష్కారం అయ్యాయా, యువతకు ఉద్యోగాల అవకాశాలు కల్పించలేని అసమర్థ ప్రధాని అని పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఇండియా కూటమి ఏర్పడి ముందుకు పోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇండియా కూటమి పార్టీల ఆధ్వర్యంలో ఈనెల 7న అమరావతి రాజధానిపై గుంటూరులో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నామన్నారు. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ కాపాడుటం కోసం ఈనెల 11న విశాఖలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నామన్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్ర సమస్యల పైన ఇండియా కూటమి ద్వారా ముందుకు సాగుతామన్నారు. నరేంద్ర మోడీ దీన్ని ఇంటికి సాగనంపడానికి ఎన్డీఏ పార్టీలందరూ కలిసికట్టుగా పనిచేస్తామన్నారు. ఈ సమావేశం లో జిల్లా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జగదీష్, జిల్లా కార్యదర్శి జాఫర్, సత్యసాయి జిల్లా కార్యదర్శి వేముల యాదవ్, అనంత జిల్లా సహాయ కార్యదర్శి నారాయణస్వామి, నగర కార్యదర్శి, శ్రీరాములు, మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో చలివేంద్రం ఏర్పాటు



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్,** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో అమ్మ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సోమవారం చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. దీనిని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వరరావు ప్రారంభించారు. వేల సంఖ్యలో రోగులు వారి సహాయకులు నిత్యం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఉంటారని వారి కోసం ప్రత్యేకంగా అమ్మ స్వచ్ఛంద సంస్థ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం గర్వ కారణమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంస్థ నిర్వాహకులు రమణారెడ్డి, ఆర్ఎంవో డాక్టర్ పద్మజ, డాక్టర్ సునీత తదితరులు పాల్గొన్నారు.

## 9న ఛలో విజయవాడ మహాగర్జనకు తరలిరండి

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** వికలాంగుల సమస్యలపై ఈనెల వీహెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో ఈనెల 9న చేపడుతున్న ఛలో విజయవాడ వికలాంగుల మహాగర్జనకు ఉమ్మడిని జిల్లాలోని వికలాంగులు పెద్ద ఎత్తున తరలిరావాలని వక్తలు పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక ఉపాధ్యాయ భవన్‌లో వీహెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. వీహెచ్‌పీఎస్ రాష్ట్ర కార్యదర్శి పెద్దన్న, ఎంఎస్‌పీ ఉమ్మడి జిల్లా కన్వీనర్ కేబి మధు, మహిళా జిల్లా అధ్యక్షురాలు స్వతంత్ర్య కుమారి మాట్లాడుతూ వికలాంగుల సమస్యలు పరిష్కారంలో ప్రభుత్వాలు వైఫల్యం చెందాయన్నారు. ఓ వైపు ఆర్థిక, మరో వైపు వివక్షతో వికలాంగులు దుర్భర జీవితాలు గడుపుతున్నారన్నారు. వికలాంగుల ఫించన్‌ను రూ. 6వేలుకు పెంచాలని, రాజకీయ రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఐ.యం.యం.రాష్ట్ర అధ్యక్షులుమహబూబ్ బాషా,టిప్పు సుల్తాన్ అభిమాన సంఘం రాష్ట్ర అధ్యక్షులు యం. జాకిర్,అమ్మ ఆర్గనైజేషన్ వైస్ ప్రసిడెంట్ ముక్తియర్,ఎంఈఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వై. గంగాధర్,పీఆర్ఎస్ అధ్యక్షులు శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.



## జాతీయస్థాయి ఖో ఖో పోటీలకు పీవీఎస్ విద్యార్థులు ఎంపిక



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** హర్యానాలో నిర్వ హించే జాతీయ స్థాయి ఖో ఖో పోటీలకు స్థానిక పీవీఎస్ పాఠశాలకు చెందిన ఎనిమిది మం ది విద్యార్థులు రెండు విభాగాలకు ఎంపిక అయ్యారు. 3న అనంతపురం పిటిసి మైదానంలో నిర్వ హించిన రాష్ట్ర స్థాయి ఫైనల్ పోటీలలో కర్నూలుకు చెందిన జట్టుపై టీవీఎస్ పాఠశాల విద్యార్థులు విజయం సాధించారు. విజయం సాధించిన టీవీఎస్ విద్యార్థులను అండర్ 16 విభాగంలో హేమంత్ కుమార్ యా దవ్, రాహుల్ యాద వ్, రాహుల్ గౌడ్, అండర్ 14 విభాగంలో సునీల్ కుమార్ రెడ్డి, కళ్యాణ్ కుమార్, సుమంత్. ప్రవీణ్, భారత్ ఎంపిక య్యా రు. జాతీయ పోటీలకు ఎంపికైన విద్యార్థు లను పి ఈ టీ జ్యోతి యాదవ్ లను పాఠ శాల చైర్మన్ పివి నాయుడు, ఉపాధ్యా యులు ఘనంగా సన్మానించారు.

## శాంతినికేతన్ పాఠశా లలో సైన్స్ ఫేర్



**కదిరి, మేజర్ న్యూస్ :** పట్టణంలోని శ్రీ శాంతినికేతన్ ఉన్నత పాఠశాల నందు సోమవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని లో భాగంగా సైన్స్ ఫెయిర్ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు స్వతహాగా తయారుచేసిన శాస్త్ర ప్రయోగాలు వారి విజ్ఞాన అభివృద్ధికి మానసిక వికాసానికి వారిలో మేధో శక్తిని వెలిగితీయడానికి ఉపయోగపడతాయని పాఠశాల అధినేత, గురు బ్రహ్మ అవార్డు గ్రహీత మోమిన్ సలీం భాష తెలిపారు. విద్యార్థులే రేపటి భావితరాలకు శాస్త్రవేత్తలని మోమిన్ సలీం భాష అభిప్రా యపడ్డారు. కార్య క్రమంలో ఉపా ధ్యా యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నూతన జిల్లా కార్యదర్శికి ఘన సన్మానం

**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** సత్యసాయి జిల్లా వైఎస్సార్సీపీ జిల్లా రైతు విభాగం కార్య దర్శిగా నియమితులైన శ్రీధర్ రెడ్డి, అలాగే ముస్లిం మైనార్టీ విభాగం జాయింట్ సేకట్రీ గా నియ మితులైన నజీర్ లను మండల వైఎస్సార్సీపీ నాయకులు తన నివా సంలో శాలువాలు కప్పి, పూల మాలలు వేసి ఘనంగా సన్మా నించారు. నియామకం అయిన కార్యదర్శులు మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి ఇంతటి అవకాశం ఇచ్చిన కదిరి శాసనసభ్యులు డాక్టర్ పీవీ సిద్దారెడ్డి, సమన్వ యకర్త మగ్బుల్ అహ్మద్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపా రు. పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామని, జగన న్న ను ముఖ్యమంత్రి చేసుకోవడమే మా ధేయం అన్నారు. కార్యక్రమంలో పాల ఏకిల డైరక్టర్ దశరథ నాయుడు, కే. శ్రీనివా సులు, హనుమంతు రెడ్డి, మైనార్టీ నాయకులు, షే క్షావలి, రఫీ, ఆనంద్ రెడ్డి, నరసింహా రెడ్డి, బాబు రెడ్డి, మాజీ సర్పంచ్ అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడా పోటీల బహుమతులు అందజేత



**కదిరి, మేజర్ న్యూస్ :** ఎన్ వై కె వారి సహ కారంతో అరుణ్ కుమా ర్ రూరల్ డెవ లప్మెంట్ సొసైటి ఆధ్వర్యంలో సోమవారం పట్టణం లోని శ్రీ వివేకానంద డిగ్రీ కళాశాల లో విద్యార్థులకు మూడు రోజులు పాటు క్రీడా పోటీలు నిర్వహిం చారు. పలు క్రీడా పోటీలలో పలువురు విద్యార్థులు సత్తా చాటారు. నిర్వా హ కులు క్రీడా పోటీలలో గెలుపొందిన విద్యా ర్థులకు ప్రశంసాప త్రాలతో పాటు మెడ ల్స్ అందజేశారు . ఈ కార్యక్ర మంలో సొసైటీ అధ్యక్షులు రామ లింగారెడ్డి, ప్రిన్సిపాల్, శరత్ కుమార్ రెడ్డి అధ్యాపకులు తది తరులు పాల్గొన్నారు.

## త్రైత సిద్ధాంత ప్రబోధ సమితి ఆధ్వర్యంలో శివరాత్రి పండుగ ప్రచారం



**మడకశిర మేజర్ న్యూస్** : శివరాత్రి పండుగను పురస్కరించుకుని త్రైతసిద్ధాంతం- ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక ముద్దిరెడ్డి పల్లి కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో మండలం లోని అగ్రంపల్లి గ్రామంలో త్రైత సిద్ధాంత భగవద్గీత శివరాత్రి పండుగ పై ప్రచారం చేశారు. లయకారునికి ప్రీతి పదన దినం మహాశివరాత్రి గురించి వివరిస్తూ త్రిగుణములు లేని మోక్షం నకు గుర్తుగా,శివరాత్రి జాగరణ అంటే మాయ పట్ల జాగృతి కలిగి జ్ఞానం పొంది ఇతరులకు కూడా దైవ జ్ఞానం ను తెలియజేయడం అని వివరించారు. కావున భక్తులు లయకారుని స్మరిస్త మోక్షం శిద్ధి పొందాలనేదే ప్రధాన లక్ష్యంమని తెలిపారు.ఈ కార్యక్రమంలో సభ్యులు పి .ఆదినారాయణ , శేఖర, మునింద్ర, కిష్టప్ప, మమత, పార్వతి, సరస్వతి, లీల, సుభద్ర, కలక్క , సుబ్బమ్మ , సుజాత తదితరులు పాల్గొన్నారు.

## పల్స్ పోలియో తనిఖీ చేసిన జిల్లా ఇమ్యూ నైజేషన్ అధికారి డాక్టర్ కృష్ణయ్య

**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్** : మండల వ్యాప్తం గా జరుగుతున్న పల్స్ పోలియో కార్యక్రమం ను ఆకస్మికం గా తనిఖీ చేశారు. కొండక మర్ల, ఒడిసి, పరిసర పోలి యో చుక్కల కేంద్రాల ను తనికీ చేస్తూ అవసర మైన సల హాలు, మరింత మెరుగుఅయిన ఫలితాలు సాధించ టానికి తగు సూచనలు అందచేశారు. ప్రారంభ రోజు, సాధించిన పల్స్ పోలియో లక్ష్యాలను బట్టి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా పబ్లిక్ హెల్త్ నర్స్ అధికారిని వీర మ్మ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ భానుప్రకాష్, డాక్టర్ కమల్ రోహిత్, దిల్ షాద్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దలు ఆక్రమించుకున్న ప్రభుత్వ భూములు పేదలకు ఇవ్వండి



**సత్యసాయి జిల్లా పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్** : ప్రభుత్వ భూములను దర్జాగా ఆక్రమిం చుకొని బహుళ అంతస్తులు నిర్మించుకుం టున్న బడా బాబుల నుంచి భూములు స్వాధీనం చేసుకుని అర్హులైన పేదలకు ఇంటి పట్టాలు సాగు పట్టాలు ఇవ్వాలని, లేబర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం - (ఎల్ ఆర్ పి ఎఫ్) డిమాండ్ చేసింది. సోమవారం ఈ మేరకు డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ ముందు బైటాయించి నినాదాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఎల్ ఆర్ పి ఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షుడు నూతిమడుగు గోవిందరెడ్డి మాట్లాడుతూ, పేదలకు సెంటు భూమి ఇమ్మంటే భూమిలే లేవని చెబుతున్న అధికారులు పెద్దలు ఆక్రమించుకున్న భూములపై మాత్రం పెదవి విప్పరని విమర్శించారు. కొత్తచెరువు మండల కేంద్రంలో సర్వే నెంబర్ 483-1లో 164 ఎకరాలు ఉందన్నారు. పుట్టపర్తి మండలం ఎనుములపల్లి పొలం సర్వే నెంబర్ 454-2, 454-3, 454-6 లో 3.06 ఎకరాలు, కప్పల బండ పొలంలో 127-3ఏ, 127-3బి, 127-2, 195-3, 195-4, 195-5 లో మొత్తం 14.61 సెంట్లు ప్రభుత్వ భూమి స్వాతంత్ర్య సమరయోధునికి ఇచ్చిన ఈ భూమిని బాడా బాబులు గద్దల్ల పంచుకుని కోట్లు సంపాదిస్తున్నారన్నారు. అలాగే కప్పల బండ పొలంలో 308 సర్వే నెంబర్ లో 13.32 సెంట్లు ఎకరాలు అన్నిక్రాంతంగా చేతులు మారుతున్నాయి. ఇలా ఎన్నో ఎకరాలు అన్యక్రాంతం అవుతుంటే అధికారులు పట్టించుకోవడమే లేదు. కనీసం ప్రభుత్వ కార్యాలయాలకు కూడా వినియోగించుకొని దౌర్భాగ్య స్థితిలో ప్రభుత్వం ఉందని విమర్శించారు. భూములను ప్రభుత్వం పేదలకు ఇంటి పట్టాలు, సాగు పట్టాలు ఇవ్వకుంటే తామే పంచుతామని హెచ్చరించారు. అనంతరం జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతి, నాయకులు నరసింహులు, సాకే ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## నల్ల బ్యాడ్జీలతో టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు నిరసన

**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్** : మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట సోమవారం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో పనిచేస్తున్న టెక్నికల్ ,ఫీల్డ్ అసిస్టెం ట్లు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్ర నాయకుల పిలుపుమేరకు ఈ నిరసన కార్యక్రమం చేపట్టినట్లు వారి పేర్కొన్నారు. ఉపాధి హామీల పథకం లో పనిచేస్తున్న తమకు గ్రేట్ పెన్షన్లు పెంచాలని వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. చాలి వేతనంతో పనులు చేస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వం తమకు వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాజారెడ్డి, చంద్రారెడ్డి, హనుమంతు రెడ్డి, అంజి, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.





## నేడు లేపాక్షి ఆలయ హుండీ లెక్కింపు

**లేపాక్షి మేజర్ న్యూస్**: శ్రీ సత్యసాయి జిల్లా లేపాక్షి మండలం లేపాక్షి గ్రామంలో వెలసివున్న శ్రీ దుర్గా వీరభద్ర స్వామి వారి హుండీని తేదీ 5-3-2024 ఉదయం 10:30 నిమిషాలకు తెరచి లెక్కించబడును గ్రామస్తులు సదరు లెక్కింపు కార్యక్రమం కు హాజరుకావాలని ఆలయ కార్యనిర్వహణాధికారి ఎంహెచ్.నరసింహమూర్తి, ఆలయ కమిటీ చైర్మన్ సి.రమానందన్ సోమవారం నాడు ఒక ప్రకటనలో తెలియజేశారు.

### అందుబాటులో ఉంటూ అభివృద్ధి చేస్తున్న కేతిరెడ్డికి

# అండగా ఉందాం..

### వెంకట కృష్ణారెడ్డి.



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్**: నిరంతరం ప్రజలతో మమేకమై ప్రజా సమస్యలు పరిష్క రిస్తూ, ప్రజా సంక్షేమం అభివృద్ధికి పాటు పడుతున్న ధర్మవరం నియోజకవర్గ శాసన సభ్యులు కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డికి, ప్రజా సంక్షేమ దయంగా పాలన సాగిస్తున్న వైకాపా కి రానున్న ఎన్ని కలలో అండగా నిలవా లని సోమవారం మండల కేంద్రంలో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో కేతిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి ప్రజ లను కోరారు. స్థానిక పార్శ్వ లింగేశ్వర దేవస్థానం, పంచ గిరీష అయ్యప్ప స్వామి దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వ హించి ఐదు మరియు ఆరో వార్డులలో ప్రచార కార్యక్రమాన్ని చేప ట్టారు. గత ఐదు సంవత్సరాలలో వైకా పా ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను, ధర్మవరం నియోజ కవర్గ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం కేతిరెడ్డి వెంకటరా మిరెడ్డి చేపట్టిన కృషిని ఇంటింటా ప్రచారం చేశారు, గత 12 సంవత్సరాలుగా ధర్మవరం నియోజక వర్గ అభివృద్ధి, గ్రామా లలో మౌలిక వస్తు వులు కల్పనకు కేతిరెడ్డి చేసిన కృషిని వివరిం చారు. క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలు పరిశీలించి పరిష్క రించడానికి నిత్యం గుడ్ మార్నింగ్ కార్యక్రమం చేపట్టారన్నారు. ప్రజల ఇంటిముంగటే వారి సమస్యలు పరిష్కరించడం అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూడడం చేశారన్నారు. ప్రజా సంక్షేమం కోరే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి కి రానున్న ఎన్నికలలో అండగా నిలవా లన్నారు. రాష్ట్ర ప్రభు త్వం చేపడుతున్న సంక్షేమ పథకాల ద్వారా పలు నిరుపేద కుటుంబాలు ప్రస్తుతం అభివృద్ధి బాటలో ఉన్నారన్నారు. ప్రభు త్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు కొనసాగాలన్న వైకా పాకు అండగా నిలవా లన్నారు. ఈ కార్యక్ర మంలో జడ్పీటీసీ తిరుమల సేవే నాయక్, వైకాపా సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి ఇందు కూరు నారాయ ణరెడ్డి, మండల కన్వీనర్ సివి నారాయ ణరెడ్డి, ముదిగుబ్బ సర్పంచ్ లక్ష్మీదేవి చంద్ర యుడు, గ్రామ సచివాలయాల కార్య దర్శి భాస్కర్, గడ్డం వెంకటేశ్వర్ రెడ్డి, కృష్ణారెడ్డి, చంద్ర, లోకేష్, శ్రావణ్, సుదర్శన్ రెడ్డి, రామి రెడ్డి, శ్యామ్, జయ మ్మ,లక్ష్మి దేవి, పలువురు వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువ రైతు మృతి



**తనకల్లు, మేజర్ న్యూస్** : మండల కేంద్రంలోని స్థానిక బాదుబాయి సమీపంలో సోమ వారం ఎద్దుల బండిని లారీ ఢీకొన డంతో యువరైతు వెంకట రమణ (38) మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకెళితే మం డల కేంద్రానికి చెందిన వెంకటరమణ కొక్కంటి క్రాస్ సమీపంలోని పాపాగ్ని నది నుండి ఎద్దుల బండిలో ఇసుక తెచ్చుకుని అమ్ముకొని జీవనం సాగించేవాడు. అదే క్రమంలో సోమ వారం ఉదయం 6 గంటల సమయంలో ఎద్దుల బండిలో పాపా గ్ని నదికి వెళుతుండగా కదిరి నుండి మదన పల్లి వైపు వెళుతున్న లారీ అతివేగంగా వచ్చి ఢీ కొట్టడంతో రైతు వెంకటరమణతో పాటు ఒక ఎద్దు మృతి చెందింది. ఎద్దుల బండి పూర్తిగా దెబ్బ తినింది. విషయం తెలుసుకున్న నల్ల చెరువు ఎస్ఐ లింగన్న సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తు న్నట్లు తెలిపారు. మృతుడికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నా రు. వెంకట రమణ మృతి చెందడంతో గ్రామం శోకస ముద్రంలో నిండిపో యింది.

## ఇంగ్లీషు పేపర్ -1 పరీక్షకు 799 మంది విద్యార్థులు గైర్హాజరు

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్** : ఇంటర్మీడియెట్ మొదటి సంవత్సరం విద్యార్థులకు సోమవారం ఇంగ్లీషు పరీక్ష ప్రశాంతంగా జరిగిందని జిల్లా పరీక్షల నిర్వహణ కమిటి, జిల్లా వృత్తి విద్యాశాఖ అధికారి యం.వెంకటరమణ నాయక్ తెలిపారు. 23,679 మంది జనరల్ విద్యార్థులు ఇంగ్లీషు పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా 22,997 మంది హాజరయ్యారని, 682 మంది గైర్హాజరయ్యారని, ఒకేషనల్ విద్యార్థులు 2,440 మందికి గాను 2,323 మంది విద్యార్థులు హాజరయ్యారని, 117 మంది గైర్హాజరయ్యారని కన్వీనర్ తెలిపారు. పరీక్ష కేంద్రాలను డిఈసీ సభ్యులు, ఫ్లైయింగ్ స్క్వాడ్స్, సిట్టింగ్ స్క్వాడ్స్ బృందాలు తనిఖీ చేసినట్లు కన్వీనర్ తెలిపారు.

## జైభీమ్‌రావ్ భారత్ పార్టీలో చేరికలు

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్** :అనంతపురము రూరల్ మండలంలోని టిడిపి, వైసీపీలకు చెందిన పలువురు సోమవారం జై భీమ్ రావ్ భారత్ పార్టీలోకి చేరారు. పార్టీ జిల్లా కో కన్వీనర్, శింగనమల నియోజకవర్గ ఎమెల్యే అభ్యర్థి గట్టు రామాంజి, రాప్తాడు నియోజకవర్గ



ఎమ్మెల్యే అభ్యర్థి కొడవండ్ల నరేష్, రామ్ నాయక్, ఎమ్మార్పీఎస్ వెంకటేసులు వారికి పార్టీ ఖండువాలు వేసి ఆహ్వానించారు. వారు మాట్లాడుతూ రాప్తాడు నియోజకవర్గంలో ఇళ్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాల కోసం మా పార్టీ ఆధ్వర్యంలో పోరాడి ప్రతి ఒక్కరికి ఇళ్ల స్థలాలను ఇప్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ రావ్ భారత్ పార్టీ రాప్తాడు నియోజకవర్గం కో కన్వీనర్స్ వి.విజయ్ కుమార్ నాయక్,సాకే ప్రశాంత్,నాగాచారి, యూత్ ప్రెసిడెంట్ వన్నూరు స్వామి తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి నుండి వైసీపీలోకి 60కుటుంబాలు చేరిక



**రాయదుర్గం, మేజర్ న్యూస్** : రాయదుర్గం నియోజకవర్గం లోని బొమ్మనహాల మండలం, డి హీరేహాళ్ మండలం నుండి వైఎస్ఆర్ కాంగ్రెస్ అభ్యర్థి మెట్టు గోవింద్ రెడ్డి ఆధ్వర్యంలో దాదాపు 60కుటుంబాలు టిడిపి నుండి వైయస్సార్ కాంగ్రెస్ చేరారు. రాయదుర్గం వైసీపీ అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి నివాసంలో సోమవారం పలు గ్రామాల నుండి టిడిపికి చెందిన కార్యకర్తలు మెట్టు గోవిందు రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా మెట్టు గోవిందరెడ్డి ప్రసంగిస్తూ ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలకు టిడిపి కార్యకర్తలు ఆకర్షణీతులై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పార్టీలకు అతీతంగా ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలను ప్రజల ఇంటికే చేరే విధంగా చేశారని ఆయన అన్నారు. జగన్మోహన్ రెడ్డిని, నన్ను నమ్మి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను అన్ని విధాలుగా వారిని చూసుకుంటామని చేరిన వారికి ఆయన భరోసా ఇచ్చారు.

## ఉపాధి సిబ్బందికి పిఆర్సి 23% ప్రకటించాలి

### ఎంపీడీవో సుబ్బరాజుకు పలు డిమాండ్లపై వినతి పత్రం అందజేసిన ఉపాధి సిబ్బంది

**బెలుగుప్ప, మేజర్ న్యూస్** : మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఎఫ్ఏలు టిఏ లు పలు డిమాండ్లపై సోమవారం ఎంపీడీవో సుబ్బరాజుకు వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిఏలకు 23% ఎఫ్ఏలకు 30% పిఎఫ్‌ను అమలుపరచాలన్నారు. అలాగే అందరికీ గ్రాట్యుటీల అమలుపరచాలని మూడు సంవత్సరాల పూర్తి చేసుకున్న హౌస్ సోర్సింగ్ ఎఫ్ టి ఈ గా ప్రమోట్ చేయాలి ఉద్యోగులకు 62 సంవత్సరాలు వయసు వరకు ఉద్యోగ భద్రత కల్పించాలని ఉపాధి హామీ ఉద్యోగులకు జీతలు ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ నిధుల్లోని 6% పర్సెంట్ పరిపాలన ఖర్చులు అడ్మిన్ కాంపోనెంట్ నుండి చెల్లించాలన్నారు మా యొక్క జీవితంలో పని దినాలతో కాకుండా రాష్ట్ర ప్రభుత్వం ఫైనాన్స్ కాన్ఫు రెన్స్ నుండి మంజూరు చేయుట మరియు తుర ఇంతవరకు అమలు కానీ అపరిస్కృత వినుతులను పరిశీలించి వెంటనే ప్రభుత్వాలు స్పందించి మా సమస్యలు తీర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీవో భాగ్యలక్ష్మి టి ఏ లుస్వాతి, నాగేంద్రప్ప, సూర్య ప్రకాష్, విజయ్ కుమార్, అరవింద్, సిఓలు అనిల్ కుమార్, నిర్మల, శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# 100 శాతం ఓటింగ్ నమోదు కావాలి

- ఓటింగ్ శాతం పెంచేందుకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి
-ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ ఖచ్చితంగా ఓటును ఉపయోగించుకోవాలి
-జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి



**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్, :** సార్వత్రిక ఎన్నికల్లో 100 శాతం ఓటింగ్ నమోదుకు అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి ఆదేశించారు. సోమవారం సాయంత్రం అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో స్వీప్ యాక్టివిటీల్లో భాగంగా ఓటింగ్ శాతం పెంచడంపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఇచ్చిన సూచనల మేరకు జిల్లాలో ఓటింగ్ శాతం పెంచేందుకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఓటింగ్ శాతం పెంచడం అనే అంశాన్ని చాలా సీరియస్ గా తీసుకోవాలన్నారు. స్వీప్ యాక్టివిటీల్లో భాగంగా కేటాయించిన షెడ్యూల్ మేరకు జిల్లాలోని అసెంబ్లీ నియోజకవర్గాల వారిగా ఇంతకుముందు తక్కువ ఓటింగ్ నమోదైన చోట ఓటింగ్ శాతం పెంచేందుకు కృషి చేయాలన్నారు. ఆయా అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో తక్కువ ఓటింగ్ నమోదైన మొదటి 10 పోలింగ్ స్టేషన్ల పరిధిలో అధికారులు పరిశీలన చేసి ఓటింగ్ శాతం పెంచేందుకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు అనేది తెలియజేయాలన్నారు. ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు గురికాకూడదు అనే అంశంపై విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. ఓటు హక్కు కల్పించిన ప్రతి ఒక్కరూ ఖచ్చితంగా ఓటును ఉపయోగించుకోవాలని తెలపాలన్నారు. డిఆర్డిఏ, మెప్మా పరిధిలో మహిళా సంఘాల సభ్యులతో ఏ సమావేశం నిర్వహించినా ఓటు హక్కు పై అవగాహన కల్పించాలన్నారు. విద్యాసంస్థల్లో, పాఠశాలల్లో లిటరసీ క్లబ్ లు ఏర్పాటు చేశామని, క్యాంపస్ అంబాసిడర్స్ ఏర్పాటు చేసి వారికి జాబ్ చార్ట్ ఇచ్చామని, క్యాంపస్ అంబాసిడర్స్ టీచర్లు, వారి కుటుంబాలు, విద్యార్థులు ఓటు హక్కు నమోదు చేసుకున్నారా లేదా అనేది చూడాలన్నారు. సంబంధిత రిటర్నింగ్ అధికారులు సోషల్ మీడియా టీం లను ఏర్పాటు చేసుకొని ఇన్స్టాగ్రామ్, ఫేస్బుక్, టిట్టర్ అకౌంట్స్ ప్రారంభించాలని, ఓటింగ్ శాతం పెంచడం, ఓటు వేయడం పై విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. ఆర్టీసీ అధికారులు బస్సుల వెనకాల ఓటు వేయడంపై పోస్టర్లను అతికించాలని, బస్టాండ్లలో ఆడియో విజువల్స్, స్క్రోలింగ్ ఇవ్వాలన్నారు. జిల్లాలోని గుత్తి, గుంతకల్లు తదితర రైల్వే స్టేషన్లలో టీవీలలో ప్రచారం చేయాలని, హోర్డింగ్స్ ఏర్పాటు చేయాలన్నారు. మున్సిపల్ కార్పొరేషన్లలో కూడా ఎలక్షన్ హోర్డింగ్స్ పెట్టాలన్నారు. ప్రైవేట్, జూనియర్ కళాశాలల్లో, పాఠశాలల్లో పిల్లల్లో అవగాహన తీసుకురావాలని, వారు వారి తల్లిదండ్రుల్లో అవగాహన తీసుకువచ్చేందుకు అవకాశం ఉంటుందని, స్వీప్ యాక్టివిటీల కింద పోస్టర్లను వేయాలన్నారు. ఆల్ ఇండియా రేడియోలో కూడా ఎన్నికల ఓటింగ్ పై ప్రచారం చేయాలన్నారు. ఈ అంశాలపై స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులను కూడా భాగస్వామ్యం చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో మాల్ ప్రాక్టీస్ ఎక్కడైనా జరుగుతున్నా సమాచారం అందించాలన్నారు. ట్రాన్స్ జెండర్స్, సెక్సువల్ వర్కర్స్ ను గుర్తించి వారి చేత ఓటు వేయించాలన్నారు. పోలింగ్ బూత్ వారీగా అవగాహన కల్పించాలని, అర్బన్ ప్రాంతాల్లో ఓటింగ్ తక్కువ ఉన్నచోట ఓటు వేయడంపై అవగాహన మరింత పెంచాలన్నారు. జిల్లాకు కేటాయించిన ఐకాన్ తో మాట్లాడి ఓటింగ్ నమోదుపై అవగాహన కల్పించాలన్నారు. సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండే వారిని గుర్తించి వారి చేత ప్రచారం చేయాలన్నారు. ఎన్నికల కమిషన్ సూచనలు పాటించి జిల్లాలో ఓటింగ్ శాతం పెంచడంపై అన్ని విధాల చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఈ సమావేశంలో జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో లలితా భాయి, డ్వామా పిడి వేణుగోపాల్ రెడ్డి, డిఆర్డిఏ పిడి నరసింహారెడ్డి, మెప్మా పిడి విజయలక్ష్మి, ఈఆర్ఓలు జి.వెంకటేష్, రాణి సుస్మిత, వి.శ్రీనివాసులు రెడ్డి, కరుణకుమారి, రాంభూపాల్ రెడ్డి, వి.శ్రీను, వసంత బాబు, డివిఈఓ వెంకటరమణ నాయక్, డీపీఓ ప్రభాకర్ రావు, ఆకాశవాణి కేంద్రం ప్రోగ్రాం అధికారి నాగేశ్వర రెడ్డి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

విలేకరులు కావలెను
కుందుర్పి, శెట్టూరు, రాయదుర్గం

## జిల్లా పోలీసు కార్యాలయం

# స్పందనకు 138 పిటీషన్లు



### - జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్,** జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ సోమవారం నిర్వహించిన " స్పందన " కార్యక్రమానికి, గ్రామ సచివాలయాల ద్వారా( జూమ్ ద్వారా) కలిపి మొత్తం 138 పిటీషన్లు స్వీకరించారు. స్పందన కార్యక్రమానికి విచ్చేసిన ప్రతీ పిటీషనర్ తో జిల్లా ఎస్పీ మాట్లాడారు. జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత పోలీసు అధికారులతో మాట్లాడి స్పందన పిటీషన్లకు పరిష్కారం చూపాలని ఎస్పీ గారు ఆదేశాలు జారీ చేశారు. ఏవైనా సమస్యలుంటే జిల్లా పోలీసు స్పందన విభాగం 9392926803 కు తెలియజేయవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్బీ సి.ఐ ఇందిర, తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు నాయుడుని కలిసిన అమిలినేని సురేంద్రబాబు

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్,** రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ని కళ్యాణదుర్గం టిడిపి అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లాకు విచ్చేసిన మాజీ ముఖ్యమంత్రిని ఆయన కలిసి పుష్పగుచ్ఛం అందించి ఘన స్వాగతం పలికారు. రాష్ట్రానికి దిశా నిర్దేశం చేసే చంద్రబాబు నాయుడు నిర్వహించిన రా కదలిరా సభకు విచ్చేసిన ఆయనకు ఘన స్వాగతం పలికారు.



## నేటి నుంచి యువచైతన్య బస్సు యాత్ర



**తాడిపత్రి మేజర్ న్యూస్ :**తాడపత్రి నియోజకవర్గం వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ బలోపేతానికి మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి వైసీపీ వైఫల్యాలను ఎత్తి చూపుతూ, ప్రజా సమస్యలు అడిగి తెలుసు కుంటూ బస్సు యాత్ర చేపట్టడం విదితమే. మొదటి విడతగా పెద్దవడుగూరు, రెండో విడతగా యాడికి మండలాలు పూర్తి చేశారు. మూడో విడతగా తాడిపత్రి మండల వ్యాప్తంగా దాదాపు 50 గ్రామాలలో 9 రోజులపాటు ఈ బస్సు యాత్ర కొనసాగనుంది. మొదటిరోజు 5వ తేదీ ఎర్రగుంటపల్లి గ్రామంలో మొదలై 13న గన్నేవారిపల్లి కాలనీలో పూర్తి అవుతుందని ఈ బస్సు యాత్రను టిడిపి నాయకులు, కార్యకర్తలు,జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయ వంతం చేయాలని టిడిపి కార్యాలయ వర్గాలు ఒక ప్రకటనలో తెలిపాయి

## పరిమిత వ్యయంతో అధిక దిగుబడులు



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :**మేలైన వ్యవసాయ పద్ధతి ద్వారా పరిమిత వ్యయంతో నాణ్యమైన అధిక దిగుబడి సాధ్యమని సోమవారం మండల పరిధిలోని సానే వారిపల్లి గ్రామంలో నిర్వహిం చిన పొలంబడి కార్యక్ర మంలో పర్యవేక్షణ అధికారి డాక్టర్ రవి తెలిపారు. ఈ పథకం కింద ఎంపిక చేసిన రైతు లకు పంట సాగు సమయం నుండి పంట విక్రయించే వరకు వ్యవసాయ శాఖ సిబ్బంది తవ్ సల హాలు సూచనలు అందివ్వడం జరుగు తుందన్నారు. ఈ కార్య క్రమం ద్వారా సాగు చేసిన పంటల నాణ్యతను దిగుబ డులను పరిశీలిం చారు. రైతులకు పలు సూచనలు సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమం కింద మండల పరిధిలోని సానే వారి పల్లి, మంగళ మడక, రామస్వామి తండాలలో సుమారు 113 ఎకరాలలో వివిధ రకాల పంటలు సాగు చేయడం జరిగింద న్నారు. ఈ కార్యక్రమం లో మండల వ్యవ సాయ శాఖ అధికారి లక్ష్మీనరసింహ, ఏఈఓ షరీఫ్, ఎఫ్ పి ఓ మేనేజర్ భాస్కర్ రెడ్డి, వి ఎస్ ఏ రమేష్ పాల్గొన్నారు.

# తెలుగు తమ్ముళ్లలో ఉరకలెత్తిన ఉత్సాహం

## చంద్రబాబు బహిరంగసభ దృశ్యమాలిక



## ఘనంగా వి ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు విజయ్ జన్మదిన వేడుకలు



**రాయదుర్గం, మేజర్ న్యూస్ :** రాయదుర్గం పట్టణంలో ప్రజా సేవే ముఖ్యంగా వి ట్రస్ట్ పేరుతో అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ పేదలు, ప్రజలందరిచే మనలను పొందిన వి ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు విజయ్ జన్మదిన వేడుకలు సోమవారం వినాయక సర్కిల్ వద్ద ఘనంగా నిర్వహించారు. వినాయక సర్కిల్ వద్ద తపాసులు పేల్చి కేక్ కట్ చేసి అనేకమంది అభిమానులను జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వీట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు విజయకుమార్ మాట్లాడుతూ నా ఊపిరి ఉన్నంతవరకు ప్రజలకు సేవలు చేస్తూనే ఉంటానని పేర్కొన్నారు. తనపై ప్రేమ అనురాగాలు చూపిస్తూ తన వీ ట్రస్ట్ కు సహకరిస్తున్న దాతలు అందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. విట్రస్ట్ స్థాపించినప్పటి నుండి ఉచిత కంటి ఆపరేషన్లు, గుండె ఆపరేషన్లు, అనాధ పిల్లలకు ఉచిత విద్య, వైద్యం సదుపాయాలు మరియు యాచకులకు, నిరాశ్రయులకు ఆకలి దప్పికలు తీరుస్తూ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నానని పేర్కొన్నారు.

## వేడుకగా సుంకలమ్మ వారి విగ్రహ ప్రతిష్టాపన



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని బూదగవి గ్రామంలో సుంకలమ్మ భక్త మండలి, గ్రామ ప్రజల సౌజన్యంతో, వేద పండితుల మంత్రోశ్చరణల నడుమ సుంకలమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ట వేడుకగా, భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించారు. శోభకృత్ నామ సంవత్సరం మాఘమాసం నవమి సోమవారం అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన పురస్కరించుకుని వేద పండితులు విశిష్ట పూజలు జరిపారు. వేకువ జామునే 4.30 నుంచి 5.10నిమిషములలోపు చెల్లు శుభ మకర లగ్న బ్రాహ్మి ముహూర్తాన ప్రాణ ప్రతిష్టాపన, షోడశ కళ ఆవాహన, నేత్రో న్మీలనం, గో దర్శనం, జ్వాలా దర్శనం, దేను దర్శనం తదితర పూజలు జరిపారు. అనంతరం పంచామృతాభిషేకం, అలంకరణ, ప్రాతః కాల దీక్ష హెూమం, ఏకావర్తి మూల మంత్ర హెూమాదులు, రుద్ర స్వాహాకార హెూమం, లక్ష్మీనారాయణ హెూమం, సుంకలమ్మ దేవత మూల మంత్ర హెూమం, కళా హెూమం, ప్రతిష్ట హెూమం, మొదలగు మూల మంత్ర హెూమాదులు, మహా పూర్ణహుతి, మంత్రపుష్పం, మహా మంగళహారతి భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. తదనంతరం కలశ ఉద్వాసన, పూర్వక కుంభాభిషేకం, సమస్త భక్త జనానికి తీర్థ ప్రసాద వినియోగం కొనసాగించారు. అమ్మవారి దర్శనార్థం హాజరైన సమస్త భక్త జనానికి భక్త మండలి ఆధ్వర్యంలో అన్నదాన సంతర్పణ కావించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహకులు బెస్త గోవిందు, బెస్త నాగరాజు, బెస్త ధనుంజయ, బెస్త హనుమంతు, బెస్త చిన్న రామన్న, బెస్త తిమ్మప్ప, వెంకటేశులు, రామాంజనేయులు, రామన్న పెద్ద ఎత్తున భక్తజనం పాల్గొన్నారు.

## సంక్షేమ హాస్టళ్లకు డైట్ బిల్లులను వెంటనే విడుదల చేయాలి

### అనంతపురము కలెక్టరేట్ ఎదుట ఏఐఎస్ఎఫ్ నాయకుల ధర్నా



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** సంక్షేమ హాస్టళ్లకు పెండింగ్‌లో ఉన్న ఐదారు నెలల డైట్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర వి.జాన్సన్ బాబు డిమాండ్ చేశారు. సోమవారం అనంతపురము కలెక్టరేట్ ఎదుట ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వి జాన్సన్ బాబు, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రమణయ్య,కుల్లాయిస్వామి మాట్లాడుతూ గత ఐదు నెలల నుంచి జిల్లాలో ఉన్న హాస్టళ్లకు రూ.7.20 కోట్లు డైట్ బిల్లులు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సి ఉందన్నారు. బిల్లులు రాక వార్డెన్లు నానా ఇబ్బందులు పడుతూ మెను అమలు చేస్తున్నారన్నారు. విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న కాస్మోటిక్ చార్జీలు కోటి రూపాయిలు పెండింగ్‌లో ఉన్నాయని, వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేవారు. ప్రభుత్వం హాస్టల్లో మెనూ మాత్రం విపరీతంగా పెంచారు కానీ పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు పెంచలేదని తెలిపారు. హాస్టళ్ల మరమ్మతుల కోసం నిధులు విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాశా ఇంతవరకు ఒక్క రూపాయి విడుదల చేయకుండా నిర్లక్ష్యం వహిస్తోందన్నారు. ఖాళీగా ఉన్న వార్డెన్ ట్యూటర్ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. హాస్టల్ విద్యార్థులు సమస్యరించకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి హనుమంతు, జిల్లా ఆఫీస్ బేరర్స్ నరసింహయాదవ్ ,వెంకట్ నాయక్ ,వంశి ,సాయి ,స్వరూప, నగర అధ్యక్ష కార్యదర్శులు మంజునాథ్ ,ఉమామహేష్ ,జిల్లా కార్యవర్గ సభ్యులు వినోద్ ,చందు ,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## టి.డి.పి కి బిగ్ షాక్





**కొత్తచెరువు మేజర్ న్యూస్**

శ్రీ సత్య సాయి జిల్లా కొత్తచెరువు మండలం పరిధిలోని తలమర్ల గ్రామంలో టిడిపి నుంచి వైయస్సార్సీపి లోకి బి.సి.కులానికి చెందినలి తెలుగుదేశం పార్టీకి సంబందించిన 150కుటుంబాలు భారీ ఎత్తున వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన ఎన్నో సంక్షేమ పథకాలను ఆదర్శంగా తీసుకుని తెలుగుదేశం పార్టీ వీడి వైఎస్ఆర్సిపి పార్టీలకు చేరడం జరిగిందని పుట్టపర్తి నియోజకవర్గం వైయస్సార్సీపి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి పార్టీలోకి కండువాలు కప్పి పార్టీ లోకి ఆహ్వానించడం జరిగింది ఈ కార్యక్రమంలోమాజీ రమణ,మండ్లి ఆంజనేయులు (సీతప్ప), ఎస్ మాధవ,ఎస్ శ్రీరాములు,పి పోతన్న, మీసాల చిన్నయ్య,మీసాల చిన్న చిన్నయ్య,ఈడిగ రామ్మోహన్,దాసరి నాగేంద్ర,ఈడిగ సత్తి,కొంకు గంగాద్రి,మంగళ వెంకటేష్, మంగళ బాబు,మంగళ రామచంద్ర,మంగళ కిష్ట, నరేష్,మంగళ శ్రీనివాసులు,మండలి చంద్రశేఖర్,మండ్లి నాగప్ప, మండ్లి దను,మండ్లి చలపతి,మండ్లి పెద్ద వెంకటేష్,మండ్లి చిన్న వెంకటేష్,మండ్లి హరి, మండ్లి అనిల్,మండ్లీ భాస్కర్,మండ్లి శివయ్య, తిరుపాల్,మురళి,శంకర్, శ్రీరాములు శెట్టిపల్లి,గాలి మిషన్ చలపతి,యం లత, సుధా,రామలక్ష్మి,రూప, సంధ్యారాణి,సంజన, స్వరూప,మణి,సృజన, ఫక్రుద్దీన్,శివ,సాయి, రామంజి,శీన,ఎం శీన, రామ్మోహన్,గంగయ్య, రామకృష్ణ,రామ్మోహన్, సతీష్,అరుణమ్మ, అంజనమ్మ,రాధ,రమాదేవిలి తదితరులు వున్నారు.